వార్త
ఆదివారం
4 జూన్ 2017
mohan PUBLICATIONS
Granthanidhi.blogspot.in
ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
FB@mohanpublications
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట, రాజమహేంద్రవరం - 533 101.
Mohanpublications.com
SUNDAY SPECIAL MAGAZINES
గ్రంథనిధి
దా'సరి'లేరు!
కృషిని నమ్మిన దర్శక రుషి..

తంతే గారెల బుట్టలో!

తారాతీరం

నచ్చిన పాత్రని, తనకు విభిన్నంగా అన్పించిన పాత్రను ఎలాంటి ఇగోలు లేకుండా, ఎంత నిడివి, ఏమిటి? విలానా? హీరోనా? అతిథా? అని ఆలోచించకుండా తనదైన పంథాలో వెళ్తుండటమే ఆయనకున్న గొప్పతనం. ఇక.. ఆయన కేవలం హీరో అయితే ఎపుడో అయిపోయేవాడు. కానీ అలా ఆలోచంచలేదు.. అదే నేడు ప్లస్ పాయింట్ అయ్యింది.. బాహుబలి 1 రిలీజ్ సమయంలో తెలుగులో పక్కన పెడితే హిందీలో కరణ్ జోహార్, రానా, తమన్నాలకు మాత్రమే కాస్త ఫాలోయింగ్ ఉంది. ఇక తమిళంలో అనుష్క, రానా, తమన్నా, సత్యరాజ్, నాజర్ వంటి వారే తెలుసు.. కానీ ఈ అన్ని భాషల్లో కామన్‌గా గెస్ట్‌గానైనా తెలిసిన నటుడు రానా మాత్రమే. ఆ చిత్రం ఘన విజయం సాధించింది.. ఆ తర్వాత కొత్త దర్శకుడు సంకల్ప్ రెడ్డితో ఆయన చేసిన ఘాజీ చిన్నా చితకా ప్రయోగం కాదు. ఇది కూడ రానా స్థాయిని బాగా పెంచేసింది. బాహుబలి ది కన్‌క్లూజన్ తర్వాత భల్లాలదేవ పేరు మార్మోగింది.. ఇక దర్శకుడు తేజ దర్శకత్వంలో రానా, కాజల్ జంటగా నేనే రాజు నేనే మంత్రి చిత్రం రూపొందుతోంది.. ఈ చిత్రాన్ని స్వయానా సురేష్‌బాబు నిర్మిస్తున్నారు.

బుల్లితెరపై కూడా..

స్టార్ హీరోలు నేడు బుల్లితెరపై కూడా మెరుస్తూ తమ

తాజా సినిమా విశేషాలకు
vaartha.com
క్లిక్ చేయండి

ప్రత్యేకతను చాటుకుంటున్నారు.. వీరి బాటలోకి యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడ చేరబోతున్నారు. ఎన్టీఆర్ వెండితెర మీద వరుస హిట్స్‌తో దూసుకుపోతూ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇపుడు తాజాగా యంగ్ టైగర్ కూడ బుల్లితెరపై తన సత్తా చాటడానికి సిద్ధమైపోయారు. హిందీలో సూపర్‌హిట్ రియాల్టీ షోగా నిలిచిన బిగ్ బాస్‌ను పోలిన ఓ ప్రోగ్రామ్‌ను స్టార్ మా ఛానల్ రూపొందిస్తోంది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు ఎన్టీఆర్.. ఇప్పటికే సంబంధిత ఛానల్‌తో ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని నిర్వాహకులు ప్రకటించారు. ఎన్టీఆర్‌ను ఏడాదికి ఒక్కసారి వెండితెరపై చూసి ఖుషీ అవుతున్న అభిమానులకు ఇపుడు బుల్లి తెర మీద రోజూ సందడి చేస్తూ కనబడుతుంటే ఇక వారి ఆనందానికి అవధులు ఉండవు కదా..

సోషల్ మీడియాలో సంచలనం

దేవదాసు సినిమాతో తెలుగు యువకులను ఆటాడించి జల్సాలో ముంచిన ఇలియానా ఇపుడు తన ఫొటో షూట్లతో బాగా బిజీగా ఉంది. కిందటి ఏడాది వచ్చిన 'రుస్తుమ్' సినిమాతో మళ్లీ అందర్నీ మెప్పించింది. ఇపుడు అర్జున్ కపూర్ అతియా శెట్టితో కలిసి నటిస్తున్న 'ముబారకన్' సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని తన బాయ్ ఫ్రెండ్‌తో ఫిజి బీచ్‌లో కొన్నాళ్లు సరదాగా గడ పాలని అనుకుంటోం దట.. ఎండల నుంచి కొంత ఊరటకోసం తన ఆస్ట్రేలియన్ బాయ్‌ఫ్రెండ్, ఫొటో గ్రాఫర్ ఆండ్రూ నీబోర్న్‌తో షికార్లకు సిద్ధమైందట.. చాలాసార్లు తన ఫొటోలతో సోషల్ మీడియాలో సంచలనం రేపిన ఇలియానా ఇపుడు మరోసారి తన బాయ్‌ఫ్రెండ్ అండతో తన సౌందర్యాన్ని సుందరంగా చూపించబోతోంది.. గతంలో బీచ్‌లో ఫొటో షూట్ చేసి తన అభిమానులకు పంచి కనుల పండుగ చేసింది. సేమ్ టు సేమ్ అదే రిపీట్ చేయబోతోందని అందరూ ఊహిస్తారు.. ఇపుడు అమ్మడు తన ప్రేమాయణంలో పడి ప్రపంచాన్ని మరిచి పాటలు పాడుకుంటోందట.

కె.లీలా సువర్ణ

An ISO 9001 - 2000 Certified ®

పాజిటివ్ హోమియోపతి

www.drpositive.in

కీళ్ళ నొప్పులకు 100 రోజుల్లో ఉపశమనం

• స్పాండిలైటిస్ • డిస్క్ డి జనరేషన్ • నరాల బలహీనత • మెడ నొప్పి • లుంబాగో • కండరాల నొప్పి

జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే.. మన జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యంగా సాగుతుంటుంది. అది వెన్నుముక, వేళ్ళ, మణికట్టు, భుజం, మోకాలి కీళ్ళు, చివరికి పాదాల, వేళ్ళ జాయింట్లు కావచ్చు. దేనికైనా, ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం, అందుకే జాయింట్లకు అంతటి ప్రాధాన్యం.! కీళ్ళ నొప్పుల వలన చర్మం, ఊపిరితిత్తులు, రక్తనాళాలు కూడా ప్రభావితం చేస్తాయి. గుండె, మెదడు, రోగనిరోధక కణాలపై కూడా ప్రభావం చూపవచ్చు.

పాజిటివ్ హోమియోపతి చికిత్స: మనిషి తత్వం, వ్యాధి & మానసిక లక్షణాలు అన్నింటిని పరిగణలోకి తీసుకొని సీనియర్ డాక్టర్ల పర్యవేక్షణలో కాన్‌స్టిట్యూషనల్ పద్ధతితో మందులను క్రమం తప్పకుండా వాడటంతో పాటు వ్యాయామం, జీవనశైలిలో మార్పుతో చక్కని పరిష్కారం పొంది ఆనందంగా జీవించవచ్చు.

Ph: 903-056-1144

శ్వాస సంబంధిత సమస్యల నుండి విముక్తి

Anti Allergy CLINIC
Powered by Positive Homeopathy

• తుమ్ములు • ఆస్తమా • సైనసైటిస్ • స్కిన్ అలర్జీ • దురద • దగ్గు

దీర్ఘకాలిక శ్వాసకోశ ఇబ్బందినే ఆస్తమా అంటారు. ఆస్తమా వ్యాధిగ్రస్తులలో అలర్జీ రియాక్షన్ ద్వారా ఊపిరితిత్తులలో గాలి మార్గంకు అడ్డంకులు ఏర్పడి శ్వాసపీల్చుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. దీనివల్ల పిల్లికూతలు, దగ్గు, ఆయాసం, ఛాతిలో నొప్పి తదితర లక్షణాలు కనిపిస్తుంటాయి. శ్వాసకోశ మార్గంలో వాపు, శ్వాసకోశ మార్గం కుచించుకుపోవడం వల్ల అస్తమా ఏర్పడుతుంది. ఎక్కువ శారీరక శ్రమ, దుమ్ము, ధూళి, చల్లని వాతావరణం, పొగ, గాఢమైన వాసనలు ఆస్తమాకి ముఖ్య కారణాలు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఏ వయస్సు వారికైనా వచ్చే అవకాశం ఉంది.

పాజిటివ్ హోమియోపతి చికిత్స: ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం, యోగా, సీనియర్ డాక్టర్ల పర్యవేక్షణలో కాన్‌స్టిట్యూషనల్ పద్ధతితో మందులను క్రమం తప్పకుండా వాడటంతో శ్వాస సంబంధింత సమస్యలనుండి విముక్తి పొందవచ్చు.

Ph: 903-056-1155

డయాబెటిస్.. హోమియోతో చక్కని పరిష్కారం

• ఇన్సులిన్ డయాబెటిస్ • డయాబెటిక్ నెఫ్రోపతి • థైరాయిడ్ • గ్యాస్ట్రిక్ అల్సర్

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారము మధుమేహానికి ఇండియా కేంద్రబిందువుగా మారింది. సుమారు 4%-5% వరకు మధుమేహ రోగులు ఉన్నారు. 2025 నాటికి ఈ సంఖ్య 10% కి పెరగవచ్చును. రక్తంలో షుగర్ స్థాయి అదుపు తప్పి అసాధారణ స్థితిక చేరినందువల్ల తలెత్తే పరిస్థితిని డయాబెటిస్ లేదా షుగర్ వ్యాధి అంటారు. ఇది బయటకు కనిపించని ప్రాణాంతక వ్యాధి. ఈ వ్యాధిని నియంత్రించకపోతే క్రమంగా శరీరం లోని మిగిలిన ప్రధాన అంగాలన్ని తమ సమర్ధతను కోల్పోతాయి. గుండె, మెదడు, కళ్ళు, మూత్రపిండాలు, వగైరా అన్ని షుగర్ వ్యాధివల్ల కుంటుపడే అవకాశముంది. ఒక సారి షుగర్ జబ్బు వస్తే దాన్ని పూర్తిగా తగ్గించే మార్గం లేదు... కాన్‌స్టిట్యూషనల్ పద్ధతితో మందులను వాడటం వల్ల అదుపులో ఉంచుకోవచ్చు.

Ph: 903-056-1177

మాతృత్వం ఒక వరం చేసుకోండి దాన్ని సఫలం

సంతానలేమికి చక్కటి పరిష్కారం

సంతానలేమి ప్రస్తుత కాలంలో పెద్ద సమస్య, మారిన పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, శారీరక, మానసిక సమస్యల కారణాల వల్ల సమస్య ఎక్కువగా ఉంది. రకాలు: **1. మొదటి సంతానలేమి :** అసలు గర్భం దాల్చని పరిస్థితులను ప్రైమరి ఇన్‌ఫెర్టిలిటి అంటారు. **2. రెండవ సంతానలేమి:** మొదటిసారి గర్భం దాల్చి సంతానం కల్గిన తర్వాత రెండవసారి గర్భం దాల్చకపోవడం. **3. పూర్తిగా సంతానలేమి (స్టెరిలిటి) :** సంతానమునకు అర్హత లేని పరిస్థితులు.

పాజిటివ్ హోమియోపతి చికిత్స: సంతానలేమికి గల కారణాలను కనుగొన్న తర్వాత వాటి పరిష్కారాల గురించి విపులంగా చెప్పడం, సంసారసుఖం, భార్యభర్తల దాంపత్య జీవితం గురించి కౌన్సిలింగ్ ఇవ్వడము, సుఖరోగాల గురించి అవగాహన కల్పించి, కాన్‌స్టిట్యూషనల్ పద్ధతితో మందులను క్రమం తప్పకుండా వాడటం వల్ల ఫలితం పొందవచ్చు.

Ph: 903-056-1188

TOLL FREE: 1800 108 1900

బేగంపేట | అమీర్‌పేట | జూబ్లిహిల్స్ | కొండాపూర్ | కూకట్‌పల్లి | విక్రమ్‌పురి | A.S.రావు నగర్
కాచిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | మెహిదీపట్నం | నిజామాబాద్ | హన్మకొండ | కరీంనగర్ | ఖమ్మం

www.drpositive.in

ఆదివారం వార్త
4 జూన్ 2017

విషయ విశేషం

'సంఘీ'భావం
సమతులాహారంతోనే దీర్ఘాయుష్షు!.... 5
మూడో కన్ను
'రజనీ' రాజకీయం!...6
కవర్‌స్టోరీ
దా'సరి'లేరు!
కృషిని నమ్మిన దర్శక రుషి........8
ప్రేమ కథామాలిక
సార్థక ప్రేమ...14
వాన్నా క్రై..గ్లోబల్ కష్టం.....18
కథ
హస్తిమశకాంతరమంత.....20
ఈవారం కవిత్వం
భయానికి రెండు ముఖాలు....23
చిత్రభారతి
ఒకటే మనసుగా ఆ యిద్దరు....30
ఇంకా..కృతి, మొగ్గ, నవ్వుల్..రువ్వుల్,
వాస్తు వార్త,
పదమథనం ..
వారఫలం.. వగైరా... వగైరా.

మంచి ముత్యాలు

గమ్యస్థానం లేని దిశగా లేదా
ఏ రేవుపట్నం లేని దిశగా పోయే ఒడకు
అనుకూలంగా ఏ గాలీ వీచదు.

-మోంటెగ్నే

లేఖలు

ప్రచండ సమస్యపై..

మే 21 వార్త ఆదివారం అనుబంధంలో అందించిన కవర్ స్టోరీ 'ఉగ్రం..మహోగ్రం! ..ఆపేదెలా! ఆర్పేదెలా? బాగుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రచండ సమస్య గురించి చక్కగా వివరించారు. ముఖ్యంగా ఉగ్రవాద దాడుల వల్ల కలిగే నష్టాలు ఎంత తీవ్రంగా ఉంటాయో తెలుసుకో గలిగాం.

-ఆర్.సాధన, మెదక్.

ఆలోచింపజేసింది

మే 21 వార్త ఆదివారం అనుబంధంలో కవర్‌స్టోరీ 'ఉగ్రం.. మహోగ్రం!..ఆపేదెలా! ఆర్పేదెలా?' ఆలోచింపజేసేదిగా ఉంది. దారుణ మారణహోమాలకు పాల్పడే ఈ ఉగ్రాన్ని అరి కట్టేది ఎప్పుడో? ఇక ఆహారం..ఆరోగ్యం ఆర్టికల్ ఆహార పంటలు..వాటి విలువలను తెలియజేసింది. జయం' కథ వారానికే హై లైట్. బ్యాక్ కవర్ ఆకర్షణీయంగా ఉంది.

-పక్కి రాధాగోపాలకృష్ణ, విశాఖపట్నం.

మేలైన అంశాలు..

మే 21 వార్త ఆదివారం మేగజైన్‌లో భావవీచికలో 'చెట్టుతో చెలిమి ఆరోగ్య కలిమి' అని సమర్థవంతంగా చెప్పారు. సంఘీ' భావం లో మాతాశిశుమరణాలు ఆపాలి' అని చక్కటి పిలుపునిచ్చారు. బాలల చిత్రాలకు చేయూతనివ్వడం వలన సమాజంలో చెప్పుకోదగ్గ చక్కని పరిణామాలు జరుగుతా యన్న ప్రకాశంగారి పలుకులు మరువరానివి. ఉగ్రవాదాన్ని అరికడితే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధించగలమనేది అక్షరసత్యం.

-డా.శివభూషణం, కర్నూలు.

విశ్లేషణాత్మక వ్యాసం

మే 21 వార్త ఆదివారం మేగజైన్‌లో 'భావ వీచికలో 'చెట్టుతో చెలిమి ఆరోగ్య కలిమి' అంటూ వృక్షో రక్షతి రక్షితః అని పునరుద్ఘా టించారు. సంఘీ'భావంలో మాతా శిశు మర ణాలకు గల కారణాలలో కల్తీమందులు కూడా ప్రధాన భూమికను పోషిస్తాయని తెలు సుకొని నివ్వెరపోయాం. మూడోకన్ను'లో కర్ణన్..ఓ కృష్ణన్ మార్క్' వ్యాసం విశ్లేషణాత్మకంగాఉంది. బలేబలే దేవతలు' కవితలో గురు శిష్యుల అనుబంధాన్ని దర్శించాం.

-నేమాని సుభాష్ చంద్రబోస్, వైజాగ్.

ముచ్చటైన మేగజైన్

మే 21 వార్త సన్‌డే మేగజైన్‌లో ఉగ్రవాదం గురించిన కవర్‌స్టోరీ సమగ్రంగా ఉండి, ఎన్నో విషయాలు తెలిపింది. మాతాశిశు మరణాల నివారణకు తాత్కాలిక చర్యలకు బదులు శాశ్వత చర్యలు చేపట్టాలన్న సంఘీభావం అక్షరసత్యంగా ఉంది. మూడో కన్ను'లో శెలవిచ్చినట్లు న్యాయవ్యవస్థలో దాగుడు మూతల వ్యవహారం తీవ్రమైన శిక్షార్హం అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

-అతివిల్లి బాలసుబ్రహ్మణ్యం, కూకట్‌పల్లి.

భావ వీచిక

పర్యావరణమే ప్రాణాధారం..

జీవకోటికి ప్రాణాధారం పర్యా వరణమే. అలాంటి పర్యావరణమే ప్రమాదంలో పడి మనిషికి సవాల్‌గా నిలి చింది. ఎప్పుడూ లేనంతగా వాతావరణం లోని విపరీత పోకడలు ఇందుకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. వాతావరణ వైపరీత్యాలలో గ్లోబల్ వార్మింగ్ ఒకటి. తాజాగా 2100 నాటికి ప్రపంచ నగరాలు కొన్నింటిలో వేడిమి 8 డిగ్రీల సెల్సియస్ (14.4 డిగ్రీల ఫారెన్‌హీట్)గా ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఉష్ణోగ్రతలు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. అంటువ్యాధులు ప్రబలుతాయి. గ్లోబల్ వార్మింగ్ వల్ల వాతావరణంలో మార్పులు వర్షపాతంపై ప్రభావం చూపుతాయి. దాంతో పంట దిగుబడులు తగ్గి, ఆహారం కొరత ఏర్పడుతుంది. ముఖ్యంగా మనది వ్యావసాయిక దేశం కావటం వల్ల రుతుపవనాలు క్రమంతప్పితే నీరు లేక పంటపొలాలు బీడులవుతాయి. భూతాపాన్ని తగ్గించాలంటే ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాలి. అంటే బొగ్గు, చమురు, సహజవాయువుల వినియోగాన్ని తగ్గించాలి. విద్యుత్తును పొదుపుచేయాలి. అందుకు ఎల్.ఇ.డిబల్బులను వాడకం పెంచాలి. చెట్లను విరివిగా పెంచాలి. వాన నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు, వాటర్‌షెడ్‌ల ఏర్పాటుద్వారా భూగర్భ జలాలను వృద్ధిచేసుకోవాలి. ప్రాణాధారమైన నీటిని పొదుపుగా వాడుకోవాలి. నీటి వృధాను అరికట్టాలి. నీరు జాతీయ వనరని, దేశ ప్రజలందరికీ సంబంధించిం దని గుర్తుంచుకోవాలి. అడవులను నరికేయ టం మాని వృద్ధిచేసే ప్రయత్నం ముమ్మరం చేయాలి. జీవ వైవిధ్యం ఎంత ప్రధానమో అవగాహన చేసుకొని ప్రాణులేవీ అంతరించి పోకుండా జాగ్రత్తపడాలి. తెలిసి తెలిసీ స్వార్థంతో పర్యావరణానికి చేటుతెచ్చే విధంగా నడుచుకుంటే అది మానవ మనుగడకే ముప్పుగా పరిణమిస్తుంది. జూన్ 5 పర్యావరణ పరిరక్షణ దినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చైతన్య కార్యక్రమాలను విస్తృతంచేసి విశ్వశ్రేయస్సుకు పాటుపడాలి.

'సంఘీ'భావం

సమతులాహారంతోనే దీర్ఘాయుష్షు!

ఆహారమే విషంగా మారుతున్న రోజులివి. ఎప్పుడైతే ఆహారం ఔషధంగా మారుతుందో అప్పుడే మానవుల జీవన కాలం పెరుగుతుంది. పెద్దల దగ్గరికి పిల్లలు వెళ్లి ఆశీస్సులు అడిగితే దీర్ఘాయుష్మాన్‌భవ! అని దీవిస్తారు. అంటే ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించాలనేది ఆ దీవెన సారాంశం. కానీ నేటి ఆధునిక యుగంలో ఆదరా బాదరా యాంత్రిక జీవనంలో బలవర్ధక ఆహారం కనుమరుగై ప్రాణాంతక వ్యాధులు మోసుకువచ్చే జంక్ ఫుడ్ జీవనంలో భాగమైపోయింది.

తాత, ముత్తాతల నాటి సమతులాహారం కరువైపోయింది. ఆయుష్షు గతంతో పోల్చినప్పుడు పెరిగినా మందులతో జీవన కాలాన్ని పొడిగించాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రపంచంలో జీవిత కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే జపాన్, హాంకాంగ్‌లో 84 ఏళ్ల వరకు ఆయుష్షు పెరిగింది. దీర్ఘాయుష్షులో తొలి పది దేశాల్లో జపాన్, హాంకాంగ్ తరువాత స్పెయిన్, స్విట్జర్లాండ్, ఇటలీ, సింగపూర్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్, లక్సెంబర్గ్‌లే ఉన్నాయి. ఇందులో భారత్ స్థానం ఎక్కడో ఉంది. భారతదేశంలో అత్యధికంగా కేరళలో జీవిత కాలం 74.9 ఉంటే, జపాన్‌లో ఆయుష్షు 84. అంటే మనకన్నా 5 ఏళ్లు ఎక్కువగా అక్కడి ప్రజల జీవిత కాలం పెరిగింది. తెలుగు రాష్ట్రాలల్లో జీవిత కాలం 68.5తోనే అటు ఇటుగా ఊగులాడుతోంది.

ప్రజల్లో, పాలకుల్లో బలవర్ధక ఆహారంపై అవగాహన పెరగడం లేదు. దీనికోసం ప్రభుత్వాలు ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం లేదు. ఫలితంగా ఏది పడితే అది ఎప్పుడు పడితే అప్పుడు అది తిని ప్రజలు ఊబకాయానికి గురవుతున్నారు. ఇది చివరకు డయాబెటిస్, హృద్రోగాలు, క్యాన్సర్, బిపి లాంటి ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తున్నాయి. ఈ వ్యాధుల చికిత్సకు, మందులకు ఖర్చులు భరించలేక అనేకమంది మధ్యలోనే బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఊబకాయం మానవాళికి ముఖ్యంగా భారత్‌కు పెను సవాల్‌గా మారినా పాలకులు బలవర్ధక ఆహారం విషయంలో చైతన్యవంత ప్రచార కార్యక్రమాలు చేపట్టడం లేదు. పరిస్థితి చేయి జారడంతో కొన్ని రాష్ట్రాలు జంక్ ఫుడ్‌ను, శీతల పానీయాలను రద్దు చేశాయి. కానీ దేశవ్యాప్తంగా ఆహార విధానమంటూ ఇప్పటికీ రూపుదిద్దుకోలేదు. జపాన్, హాంకాంగ్ లాంటి దేశాల్లో జీవన ఆయుష్షు అత్యధికంగా ఉండడానికి కారణాలను అన్వేషించి అలాంటి ఆరోగ్యకర ఆహారపు అలవాట్లను, ఆహారాన్ని బలవంతంగానైనా సరే తీసుకువస్తే తప్ప దేశంలో ఊబకాయం బారిన పడేవారి సంఖ్య తగ్గేట్టుగా కనిపించడం లేదు. జపాన్‌లో ఎక్కువగా ప్రజలు ఆహారం విషయంలో కఠిన సమయాన్ని పాటించడమే కాకుండా పండ్లు, కూరగాయలు, చేపలు, ఆలివ్ ఆయిల్, నట్స్ ఎక్కువగా వాడుతున్నారు. ఆహారం కూడా బ్రేక్ ఫాస్ట్ 7-9 గంటల మధ్య, లంచ్ 12-2 గంటల మధ్య, డిన్నర్ 6-8 గంటల మధ్య ముగిస్తారు. ఎన్ని పనులున్నా ఆహారంలో సమయపాలన వాళ్లు పాటిస్తున్నారు. అంతేగాకుండా తీసుకునే ఆహారంలో కొవ్వు తక్కువగా, ఫైబర్, ప్రొటీన్ అధికంగా ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. పౌరులంతా ఆహారం విషయంలో ప్రభుత్వ ఆదేశాలు పాటించేలా అక్కడ ప్రజారోగ్య నియమ నిబంధనలు అమలవుతున్నాయి. అంతేగాకుండా ప్రజలు ఊబకాయం బారిన పడకుండా బాడీ మాస్ ఇండెక్స్‌ను ఉచితంగా ప్రజలకు తెలియజేస్తారు. ఎత్తు, బరువు ఆధారంగా బిఎమ్ఐని ఆ దేశాల్లో 25కు పరిమితం చేయగా మనం ఇంకా 30నే కొలమానంగా తీసుకుంటున్నాం.

భారతదేశంలో ప్రతి పది మందిలో తొమ్మిది మంది ప్రొటీన్లు తీసుకోవడం లేదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నియమావళి ప్రకారం ప్రతి మనిషి ప్రతిరోజు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు కూడా తీసుకోవడం లేదని ఒక సర్వే తెలియజేసింది. దీనికి బదులు ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారని దీంతో బిఎమ్ఐ పరిమితికి మించి పెరిగి అది పలు రకాల ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతుందని ఆ సర్వే తెలియజేసింది. దీనికితోడు జీవన కాలం ఎక్కువగా ఉన్న దేశాల్లో క్యాలరీల ఆధారంగా ఆహారాన్ని తీసుకుంటుండగా మనదగ్గర ఇప్పటికీ కేలరీ కౌంట్ చైతన్యమే రాలేదు. పెరిగిన సాంకేతికత మనం తినే ఆహారం క్యాలరీని, ఫైబర్‌ని, ఫ్యాట్‌ను తెలియజేస్తున్నా ఆ టెక్నాలజీని అందిపుచ్చుకోవడం లేదు. దీనికితోడు తీసుకునే ఆహారం, దానితోపాటు స్వీకరించే మంచినీరులో కూడా నాణ్యత, శుద్ధిపట్ల ఎవరూ జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఫలితంగా మనం తీసుకునే ఆహారమే మనపాలిట శాపమై మన ఆయుష్షును అర్థాంతరంగా మింగేస్తున్నది. 30 ఏళ్లలోపు కూడా డయాబెటిస్, క్యాన్సర్, హృద్రోగాలు దాడి చేస్తున్నాయంటే కారణం అసమతుల ఆహారమేనని అంతా అంగీకరించాల్సిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది.

దేశంలో జీవన ఆయుష్షు గతంతో పోలిస్తే పెరగలేదని కాదు. 1970-75లలో దేశంలో మనిషి సగటు వయసు 49.7 కాగా అది 2014 నాటికి 68కి పెరిగింది. అంటే పెరిగిన ఆరోగ్య చైతన్యం, తీసుకునే ఆహారం, జబ్బులు రాకుండా తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలు మనిషి జీవన కాలాన్ని 18 ఏళ్లకు పెంచింది. ఇది సంతోషకరమే. కానీ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన జీవన ఆయుష్షు ఇంకా 14 ఏళ్లు తక్కువే. జపాన్‌లోని ఒకినావా అనేది ఓ మారుమూల ద్వీపం. అక్కడ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా శతాధిక వృద్ధులు ఎక్కువగా ఉన్నారు. దీనికి కారణమేమిటని పరిశోధకులు పరిశీలించగా అక్కడి ప్రజలు సముద్ర ఆహారాన్ని, చేపలనే ప్రధానంగా ఆహారంగా తీసుకోవడమే కాకుండా శారీరక శ్రమ బాగా వుండే పనులను బాగా చేస్తున్నారట. ఈ ఉదాహరణను తీసుకునైనా పాలకులు, ప్రజలు తమ జీవనశైలిని మార్చుకోవాలి. అంటే దైనందిన జీవనంలో వ్యాయామం, సమతుల ఆహారం ఖచ్చితంగా భాగంగా చేసుకోవాలి. అవసరమైతే ఈ విషయాలను పాలకులు పాఠ్యాంశంగా మార్చాలి. పిల్లలకు చిన్నతనంనుంచే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మెరుగైన జీవనశైలిని పాటించే విషయంలో తగిన జాగ్రత్తలు నేర్పాలి. అసలు బలవర్ధక ఆహారం అంటే ఏమిటి? ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారం ఏమిటనేది తెలియచెప్పాలి. ఏది తింటే ఏమి అవుతుందనేది వారికి ముందునుంచే తెలియజేస్తే వారి జీవనశైలిలో కూడా మార్పులు జరుగుతాయి. ముందుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మెరుగైన జీవనశైలిని అలవర్చుకుని తమ పిల్లలు పాటించేలా చూస్తే ఆరోగ్య భారత్ సుదూర స్వప్నమేమీ కాదు.

– డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

మూడో కన్ను

'రజనీ' రాజకీయం!

– ఎ.వి.వి. ప్రసాద్

రజనీకాంత్ నరేంద్రమోడిలా కొన్ని ఉత్తమ సిద్ధాంతాలను అనుసరిస్తున్నారు. మహాభారతాన్ని వారిద్దరు అర్థం చేసుకొన్నారు. రాజకీయాల్లోకి వస్తే రజనీ మోడీలా రాణించగలడు. ఆయన తమిళ ముఖ్యమంత్రేమిటి! ఏదైనా కాగలడు. చక్కని పాలనాదక్షుడు కూడా. ఇది ప్రముఖ రాజకీయ పండితుడు, 'తుగ్లక్' పత్రిక సంపాదకుడైన 'చో' రామస్వామి గతంలోనే ఇచ్చిన కితాబు. అతడు వట్టి సినిమా నటుడు. డైలాగ్‌లు చెప్పడం బాగా వచ్చు. అందుకే రజనీ సినిమాలకే పరిమితమైతే బాగుంటుంది... ఇది ప్రముఖ రాజకీయవేత్త, బిజెపి అగ్రనేత డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి తాజాగా చేసిన విమర్శ. ఈ రెండు అభిప్రాయాలలో ఏది వాస్తవమన్నదే ఇప్పుడు తెలవలసి ఉంది. అది రజనీకాంత్ వేసే అడుగులను బట్టి ముందు ముందు తెలుతుంది.

అవును, కాదు అనుచు ఆవల నిలిచిన
పొద్దు వాలిపోవు, పోజు మారు;
రాజకీయ తెరకు 'రజని' ఏమిచ్చునో!
విశ్వవినుత నామ! వినురవేమ!!

వస్తాడా! రాడా? ..రజనీకాంత్ రాజకీయ రంగ ప్రవేశం గురించి దక్షిణాది నుంచేగాక, ఉత్తరాదినుంచి సైతం చాలా ఆసక్తికరంగా వినిపిస్తున్న సందేహ మిది. దానికి ఆయన ఒక విధంగాను, అభిమానులు మరో విధంగాను, సమాధానాలు చెబు తున్నారు. ఒకవేళ రజనీ రాజకీయాల్లోకి వస్తాడనుకొంటే సొంతపార్టీ పెడతారా? లేక ఉన్న పార్టీల్లో దేనిలోనైనా చేరుతారా? అనేవి రెండు అనుబంధ ప్రశ్నలు. చేరితే ఏ పార్టీలో చేరుతారు? కొత్త పార్టీ అయితే దాని స్వరూప స్వభావాలెలా ఉంటాయి? అనేవి మరో రెండు ఉప అనుబంధ ప్రశ్నలు. జవాబులు దొరికినా, దొరకక పోయినా కొన్ని ప్రశ్నలు, వాటికి అనుబంధంగా మరికొన్ని ప్రశ్నలు కొద్దిరోజులుగా ఇలా హల్‌చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా మేనెలలో కొన్నివేలమంది అభిమానులను చెన్నైకి రప్పించుకొని వారితో ఆయన ఇష్టాగోష్టి సమావేశాలు జరిపినప్పటి నుంచి రజనీ రాజకీయ ప్రవేశం గురించిన ఊహాగానాలు అధికమ య్యాయి. అయితే ఆయన కొన్ని ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలు, మీడియాలో అప్పుడప్పుడు చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే- ఆయన ఏదో ఒకరోజున హఠాత్తుగా రాజకీయ ప్రవేశం చేస్తారనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది.

తమిళనాడులోనేగాక మొత్తం దక్షిణాదిలోనే నం.1 సూపర్‌స్టార్‌గా రజనీకాంత్ దాదాపు రెండున్నర దశాబ్దాలుగా కొనసాగుతున్నారన్నది నిర్వివాదమే. ప్రాంతీయ భాషాచిత్రాలలో ఎవరి సూపర్‌స్టార్‌లు వారికి ఉన్నా, దక్షిణాదినుండి ఉత్తరాదిపై ఎక్కువ ప్రభావం చూపుతున్న అగ్రహీరోగా రజనీకాంత్‌కు ఉన్న ఇమేజ్ కూడా నిర్వివాదం. అదే ఆయన్ని రాజకీయాల వైపు కూడా ఆకర్షిస్తోంది. ఆయనకు మనసులో రాజకీయ ఆలోచన ఎంత ఉన్నదో ఎప్పుడూ స్పష్టంగా బయటకు వెల్లడి కాకపోయినా, అప్పుడప్పుడు ఆయన చేసే ప్రకటనలు మాత్రం చాలా ప్రభావం చూపుతుండడంతో ఆయన రాజకీయాల్లోకి వస్తే అది కచ్చితంగా తమిళ రాజకీయాలను కొత్తమలుపు తిప్పగలదన్నది కూడా అంతే నిర్వివాదమైన అంశమని చెప్పాలి. అందుకే ఆయన్ని ఎలాగైనా తమ వైపు తిప్పుకోవాలనీ, తద్వారా వచ్చే 'ఓట్లపంట'ను మూటకట్టుకోవాలనీ భావించి, అందుకు తగినట్లుగా దాదాపు అన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. తమిళ రాజకీయాల్లో అత్యంత ప్రభావం చూపుతున్న డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలు 'రజనీ' ప్రభావాన్ని చాలా చక్కగా అంచనా వేయ గలిగాయి. గనుకనే ఆయన మద్దతుకోసం గతంలో అనేక విధాలుగా పాకులాడడం కనిపిస్తుంది. దివంగత జయలలిత ముఖ్యమంత్రి కావడానికి ముందు నుంచి ఆమెతో రజనీకాంత్‌కు గల విభేదాల కారణంగా అన్నా డిఎంకె పార్టీ ఆయన మద్దతును ఆకర్షించలేక పోయినా, ఆ అవకాశాన్ని కరుణానిధి నాయకత్వంలోని డిఎంకెపార్టీ గతంలో రెండుసార్లు ఉపయోగించుకొని విశేషమైన ప్రయోజనాలే పొందిందన్నది చారిత్రక సత్యం. 1996 అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకె-టిఎంసిఘనవిజయం సాధించిందంటే ఎన్నికల్లో రజనీ మద్దతును ఆ కూటమి సాధించినందువల్లనే. తర్వాత కూడా మరో సందర్భంలో రజనీకాంత్ డిఎంకె పార్టీకే మద్దతును ప్రకటించారు. అయితే మరో పార్టీకి మద్దతు ఇవ్వడంగాక, ఆయనే స్వయంగా పార్టీ స్థాపిస్తే అది ఓ కొత్త చరిత్ర సృష్టించగలదనే అభిప్రాయం చాలామందిలోనే ఉంది. కోట్లాది అభిమానగణం పలుమార్లు ఆయన్ని రాజకీయాల్లోకి రావాలని అభ్యర్థించింది కూడా. అయితే తనకు నటనపై గల ఆసక్తి ఇతర ఏరంగంపైనా లేదనీ పలుమార్లు అనడంతో ఎప్పటికైనా ఆయన రాజకీయాల్లోకి రాకపోతాడా? వస్తే కొత్తచరిత్ర సృష్టించకపోతాడా! అనే ఆశాభావంతోనే కోట్లాదిప్రజలు ఇంతకాలం ఎదురుచూస్తున్నారు.

రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని గతంలో కూడా రజనీ పలుమార్లు అన్నా అప్పటికి, ఇప్పటికి స్వరంలో స్పష్టమైన తేడా కనిపిస్తున్నదనేది మరో అభిప్రాయం. తాను ఏంచేయాలో దేవుడే శాసిస్తాడని ఒకసారి, భవిష్యత్‌లో ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయో ఇప్పుడెలా చెప్పగలమని మరోసారి అభిమానులతో గతనెల జరిపిన 'బృహత్ సమావేశం'లో రజనీ అనడంతో అప్పటినుంచి వారిలో ఆశలు కొత్తచిగుళ్లు వేయడం ఆరంభించాయి. అప్పటినుంచి ఆయన అభిమానులంతా రజనీ రాజకీయాల్లోకి వచ్చేస్తున్నట్లే ప్రచారం ఆరంభించారు. తమిళనాడు, పుదుచ్చేరిలో అలాంటి కటౌట్లు, ఫ్లెక్సీలుకూడా ఎక్కువగానే ప్రత్యక్షమవుతున్నాయి. తర్వాత మరో విడత అభిమానుల సమావేశంలో 'యుద్ధం వస్తే పోరాటానికి సిద్ధంగా ఉండండి' అంటూ రజనీ పిలుపునివ్వడం ఆయన అంతరంగానికి అద్దం పట్టింది. 'దేవుడు ఆదేశిస్తే నేను దానికి అనుగుణంగా నడచుకుంటా'నని రజనీ చేసిన మరో ప్రకటన అభిమానుల్లోని 'ఊపు'ను మరింతగా పెంచింది. 'నన్ను ఇంతవాడిని చేసిన తమిళులు, అభిమానుల రుణం తీర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటా' అనడం ఆయన స్వరంలో వచ్చిన స్పష్టమైన మార్పుగా వారు చెబుతున్నారు. అంటే రజనీ ఏదో ఒక రోజున రాజకీయాల్లోకి వచ్చేస్తారనడానికి అవన్నీ అనుకూలమైన ప్రకటనలే

అని వారంతా అభిప్రాయపడుతున్నారు. వాటన్నిటికి తోడు రజనీ సోదరుడు సత్యనారాయణరావు గైక్వాడ్ ఇటీవల బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ చేసిన ప్రకటన రజనీ రాజకీయ ప్రవేశానికి తలుపులు తెరచినట్లుగా అంతా భావిస్తున్నారు. జూలై నెలాఖరులో రజనీ రాజకీయ రంగంలోకి ప్రవేశిస్తారనీ, కొత్త పార్టీ పెడతారనీ సత్యనారాయణరావు చెప్పడంతో ముసురుతున్న మంచుతెరలన్నీ పూర్తిగా తొలగిపోయాయనే అనిపిస్తోంది. అయితే అంతలోనే రజనీ ముంబయిలో తన సినిమా షూటింగులో పాల్గొంటూ "నా వృత్తి నటన. నా పని నన్ను చేసుకోనివ్వండి" అనడం మళ్లీ సందేహాలను లేవనెత్తుతోంది. అందుకే రజనీ రాజకీయాల్లోకి వస్తాడా, రాడా? అన్నది ప్రస్తుతం యావత్ దేశంలో మిలియన్ డాలర్ల ప్రశ్నలా వినిపిస్తోంది.

****

రజనీకాంత్ నరేంద్రమోడిలా కొన్ని ఉత్తమ సిద్ధాంతాలను అనుసరిస్తున్నారు. మహాభారతాన్ని వారిద్దరు అర్థం చేసుకొన్నారు. రాజకీయాల్లోకి వస్తే రజనీ మోడీలా రాణించగలడు. ఆయన తమిళ ముఖ్యమంత్రేమిటి! ఏదైనా కాగలడు. చక్కని పాలనాదక్షుడు కూడా. ఇది ప్రముఖ రాజకీయ పండితుడు, 'తుగ్లక్' పత్రిక సంపాదకుడైన 'చో' రామస్వామి గతంలోనే ఇచ్చిన కితాబు. అతడు వట్టి సినిమా నటుడు. డైలాగ్‌లు చెప్పడం బాగా వచ్చు. అందుకే రజనీ సినిమాలకే పరిమితమైతే బాగుంటుంది... ఇది ప్రముఖ రాజకీయవేత్త, బిజెపి అగ్రనేత డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి తాజాగా చేసిన విమర్శ. ఈ రెండు అభిప్రాయాలలో ఏది వాస్తవమన్నదే ఇప్పుడు తేలవలసి ఉంది. అది రజనీకాంత్ వేసే అడుగులను బట్టి ముందు ముందు తేలుతుంది.

భారత ప్రధాని మోడీతో రజనీకాంత్ (ఫైల్ ఫొటో)

రజనీకాంత్‌కు సినిమా ప్రపంచంలోగల ఇమేజ్‌ను ఉపయోగించుకొని తమిళనాట బలపడాలనే అభిప్రాయం నిజానికి చాలా పార్టీలలోనే ఉంది. గతంలో కాంగ్రెస్ కూడా చాలా ప్రయత్నించింది. అలాగే ఆయన వస్తే తమ ఉనికికి ప్రమాదం ఏర్పడగలదనే భయం కొన్ని పార్టీల్లో ఉంది. 1996 ఎన్నికల సమయంలో అప్పటి ప్రధాని పివి నరసింహారావు పిలుపుమేరకు రజనీకాంత్ రెండుసార్లు ఆయనతో సమావేశమైన విషయం చాలా మందికి గుర్తుండే ఉంటుంది. అప్పటికే రజనీకి బాషా వంటి అత్యధిక ప్రజాదరణ పొందిన చిత్రాలతో సూపర్ స్టార్ ఇమేజ్ వచ్చేసింది. కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేస్తే తాను మద్దతిస్తానని రజనీ అప్పట్లో చెప్పినట్లుగా వార్తలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అన్నాడిఎంకెతో కలిసి పోటీ చేసింది. అప్పటి కాంగ్రెస్ అగ్రనేత జికె మూపనార్ పార్టీలో చీలిక తెచ్చి డిఎంకెతో చేతులు కలపడం, ఆ కూటమికి రజనీకాంత్ మద్దతివ్వడంతో అది అప్పట్లో సంచలన విజయమైంది. ఆ రోజుల్లోనే రజనీ అన్న మాట ఒకటి విశేష ప్రచారంలోకి వచ్చింది.

'జయలలితకు ఓటు వేస్తే దేవుడు కూడా తమిళనాడును కాపాడ లేడు' అని రజనీ చేసిన ఒక్క ప్రకటన ప్రజలపై విశేష ప్రభావం చూపి నేతల తలరాతలను ఒక్కసారిగా మార్చివేసింది. రజనీ ఒక్క ప్రకటన చేస్తే అది ఎంతటి ప్రభావం చూపుతుందో ఆ ఎన్నికల్లో చూసిన అభిమానులు ఆయన్ని ముఖ్యమంత్రిగా చూడాలనే కాంక్షతో అప్పటినుంచి ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. రజనీ మాత్రం ఎప్పటి కప్పుడు దాన్ని సున్నితంగా పక్కన పెడుతూ భవిష్యత్తును కాలానికే వదిలివేస్తూ వచ్చారు. కావేరీ జలాలకోసం జరిగిన ఉద్యమాలు, నదుల అనుసంధానం విషయంలో రజనీకాంత్ గతంలో చేసిన కొన్ని ఆందోళనలు ప్రజలపై విశేషమైన ప్రభావాన్నే చూపించాయి.

2002లో కావేరీ ఉద్యమంలో పాల్గొని రజనీకాంత్ చేసిన నిరశన దీక్ష అప్పట్లో ఢిల్లీ పీఠాన్ని సైతం కదిలించింది. నదుల అనుసంధానా నికి 75 వేలనుంచి లక్ష కోట్లరూపాయలు ఖర్చువుతాయనీ, రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదు గనుకనే తాను ఉద్యమించవలసి వస్తున్నదనీ రజనీ అప్పట్లో అన్నప్పుడు ప్రజలంతా విశేషంగా విరాళా లిచ్చి ఆయనవెంట నడిచారు. అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా రజనీకాంత్ పట్టుదలను ప్రశంసించడం గమనించవలసిన అంశం. ఇలా ఒక వంక సినిమాల్లో సంచలనాలు సృష్టిస్తూనే మరోవంక ప్రజా జీవితంతో కూడా రజనీకాంత్ మమేకమవుతూ రావడంతో ఆయన ఇమేజ్ రెండు వైపులా పదును తేలిందనిపిస్తుంది.

నదుల అనుసంధానం విషయంలో మొదటినుంచి పట్టుబడు తున్న రజనీకాంత్ ధోరణిని చూసి బిజెపి 2004లో ఆయనతో చేతులు కలపడానికి ప్రయత్నించింది. అప్పటినుంచి ఆయనతో బిజెపి మైత్రి కొనసాగుతోంది. ఆ నేపథ్యంలోనే 2014లోనే ఎన్నికలకు ముందు మోడీ స్వయంగా చెన్నైకి వెళ్లి రజనీకాంత్‌తో చర్చలు జరిపి వచ్చారు. ఆ ఎన్నికల్లో రజనీ ప్రత్యేకంగా తన మద్దతు బిజెపికే అని ప్రకటించకపోయినా, వ్యతిరేకత కనబరకపోవడంతో రజనీ బిజెపి వైపు మొగ్గు చూపుతున్నట్లే అంతా భావించారు.

ఆ తర్వాత పరిణామాలలో రాష్ట్రంలో జయలలిత నాయకత్వం లోని అన్నాడిఎంకె తిరిగి అధికారంలోకి రావడం, ఆమె గత సంవ త్సరంలో హఠాత్తుగా మరణించడంతో రజనీ రాజకీయ ప్రవేశానికి ఆయన అనుచరులు మళ్లీ పావులు కదపడం ఆరంభించినట్లుగా కనిపిస్తుంది. ప్రస్తుతం అటు డిఎంకె, ఇటు అన్నా డిఎంకె కూడా గతంలోవలె ఆధిక్యతను సాధించగల స్థానంలో లేకపోవడంతో రజనీ రాజకీయ ప్రవేశానికి అవకాశాలు మెరుగుపడి నట్లనిపిస్తుంది.

రజనీకి రాజకీయ ఆలోచన ఉన్నట్లు ఇటీవల ఊహాగానాలు వ్యాపించగానే 'తమిళులకే తమిళులను పాలించే అర్హత ఉంది' అనే వాదం మొదలయింది. సోషల్ మీడియాలో కొందరు నేతలు విమర్శల వర్షం కురిపించడంతో 'నాన్ పచామ్ తమిళన్' అంటూ రజనీ ఓ ప్రకటన చేశారు. అంటే 'నేను అచ్చమైన తమిళుడిని' అని అర్థం. దీనినిబట్టి అర్థం చేసుకోవలసిన అంశం- 'నాకు పాలించే అర్హత ఉంది' అని చెప్పడం. 'అవసరమైతే బరిలోకి దిగడానికి సిద్ధం' అనే సంకేతాన్ని పరోక్షంగా ప్రజల్లోకి పంపాడనే దానినిబట్టి అందరికి అర్థమవుతోంది. బహుశా అందుకే 'యుద్ధం వస్తే పోరుకు సిద్ధం కండి' అని అభిమానులకు ఆయన పిలుపునిచ్చి ఉండవచ్చు. 'నా జీవితంలో తొలి 23 సంవత్సరాల వరకే కర్ణాటకలో ఉన్నా. తర్వాత కాలమంతా తమిళనాడులోనే' అని కూడా ఆయన ప్రకటించారు. ప్రజలచేత 'తలైవా'గా మన్ననలందుకొం టున్న సినిమా 'బాషా' రాజకీయ అరంగేట్రానికి దీనినిబట్టి దాదాపు రంగం సిద్ధమైనట్లే కనిపిస్తోంది. బిజెపి చీఫ్ అమిత్‌షా రజనీకోసం తమ పార్టీ తలుపులు తెరచి ఉంచామంటున్నారు. అభిమానులు కొత్త పార్టీ పెట్టాలంటున్నారు. రజనీ స్వయంగా తన రాజకీయ ప్రవేశం గురించి మాట ప్రకటిస్తే సమీకరణాలు చాలా త్వరత్వరగానే మారిపో తాయి. రజనీకాంత్ మోడీ, అమిత్‌షాల మాట వింటారో, కొత్త పార్టీతో అభిమానులను అనుగ్రహిస్తారో వెండితెర మీద కాదు... ఇక రాజకీయ తెరమీద చూడవలసి ఉంటుంది. ప్రస్తుతం షూటింగ్‌లో ఉన్న ఒకటి, రెండు చిత్రాలు కొలిక్కి రాగానే రజనీ లాంఛనంగా తన రాజకీయ అరంగేట్ర ప్రకటన చేయగలరనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. అదే జరిగితే తమిళనాటే గాక దేశ రాజకీయాలు కూడా కొత్త మలుపు తిరుగుతాయి.

దా'సరి' లేరు!

కృషిని నమ్మిన దర్శక రుషి..

వాశిరాజు ప్రకాశం
సీనియర్ జర్నలిస్ట్, జాతీయ అవార్డు గ్రహీత.

దాసరి! తెలుగు సినీరంగంలో సుప్రసిద్ధమైన పేరు. దర్శకులకే ఆదర్శ వంతంగా, క్రమశిక్షణకు, అంకితభావానికి మారుపేరుగా నిలిచారు 'దర్శకరత్న'. విలువలతో కూడిన.. సందేశాత్మక చిత్రాలను తనదైన ప్రత్యేక ముద్రతో తీర్చిదిద్దిన దర్శక రుషి. దర్శకుడిగానే కాదు, రచయితగా, గీత రచయితగా, నటుడిగా, నిర్మాతగా..ఇలా అన్నిటా అందెవేసిన చేయిగా ప్రేక్షకులను అలరించారు. ఆయన తీసిన చిత్రాలన్నీ వైవిధ్య భరితమైనవే. సాధారణంగా ఒక దర్శకుడు తీసిన ఆణిముత్యాల్లాంటి చిత్రాలంటే రెండో, మూడో చెప్పుకుంటారు. కానీ దాసరి చిత్రాల్లో దాదాపుగా అన్నీ విశేష ప్రేక్షకాదరణ పొందినవే. సినిమాఫీల్డులో పెద్దదిక్కుగా ఉండి, నేటి తరానికి తీరుతెన్నులు తెలిపే ఆయన అనంతలోకాలకు తరలివెళ్లటం అటు సినీరంగానికి, ఇటు అశేష ప్రేక్షక జనానికి విషాదాన్ని మిగిల్చింది. ఈ సందర్భంగా సినీరంగంలో సరి లేని దాసరి గురించిన విశేష వ్యాసం మీకోసం..

ఈ సృష్టి ఎంతో విచిత్రమైనది. ఒకే రకమైన వ్యక్తులు, అవే లక్షణాలు వున్న వ్యక్తులు చాలాచోట్ల తారసపడుతూ ఉంటారు. ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటారు. అది సహజం. కాని ఆయనలాంటి మరో వ్యక్తి యీ సృష్టిలో యింతవరకు జన్మించలేదు.

భవిష్యత్తులో అలాంటి అవకాశం కూడా లేదు అని ఘంటాపథంగా చెప్పి, బతికినంత కాలంలో అత్యంత అవసానదశవరకు మహారాజులా జీవించి, పెద్ద, చిన్న అందరిలో తానొకరై ఎట్టకేలకు ఏ పరమాత్ముడు ఎందుకు కరుణించాడో తెలియదు..చివరి రోజుల్లో అనారోగ్యంతో అనుకోనంత క్షోభ అనుభవించి, యింకా యింకా అనుభవిస్తూ, అయినవారికి పుట్టెడు దుఃఖాన్ని మిగిల్చి వెళ్లిపోయారు దాసరినారాయణరావు.. ఏది ఏమైనా భగవంతుని ముద్దుబిడ్డ. ఆయన నిష్క్రమణ ఆశ్చర్యకరంగాకపోయినా, ఎంతో దురదృష్టకరం. 'జాతస్య మరణం ధృవం' అన్నది లోక సత్యమే. అయినా ఆ మరణం యిత నిర్దయగా, యింత వేగంగా దాసరి వారినే ఎందుకు వెంటాడాలి? ఏమిటీ అన్యాయం? చీమకు సైతం అపకారం చేయని దాసరి వారిని గత సంవత్సర కాలంలో తీవ్రమైన అనార్యోం కుదిపివేస్తున్న రోజుల్లోనే, సినిమారంగం తల్లడిల్లిపోయి, 'ఎలా తెల్లవారుతుందా?' అని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని నిద్రలేని రాత్రులు గడపటం మరిచిపోలేం. తెల్లవారగానే, సూర్యోదయం కాకుండానే ఆయన్ను కన్నులార చూసి, ఆయన చిందించిన చిరునవ్వులను అందించిన భగవంతునికి వేలవేల దణ్ణాలు పెట్టుకున్న యీ అశేష జనవాహినిని యీ దుఃఖ సమయంలో ఏమని సముదాయిస్తాం? 'ఏరీ మా గురువుగారు?' అని అమాయకంగా ఎదురయ్యే ప్రశ్నకు ఏదీ జవాబు, ఓ కన్నీటి నిజం తప్ప! మొత్తానికి ఓ సంస్కార శిఖరం నేలవాలింది.

జీవితంలో క్రమక్రమంగా ఎదిగిన వ్యక్తి దాసరి నారాయణరావు. కేవలం కృషిని మాత్రమే నమ్ముకున్నా రాయన. తన చిత్రాలు సక్సెస్ అయితేనే తన భవిష్యత్తు రాణిస్తుందని బాగా గ్రహించి, ఆకలింపు చేసుకున్న వ్యక్తి ఆయన. అందుకు దర్శకునిగా తన స్థానం సుస్థిరం చేస్తూ 'స్వర్గం- నరకం' చిత్రంలో ఆచారి పాత్రతో నటులయ్యారు. ఎవరూ నటించటానికి యిష్టపడని పాత్రలను ఆయన స్వీకరించి రక్తికట్టించారు. స్వతహాగా రచయిత కనుక, తన చిత్రాలకు ఆయనే కథ, సంభాషణలు రాసే వారు. అవసరం అనుకున్న చోట మాత్రమే పాటలు రాసి, మరోవైపు ఉద్దండ పండితులయిన కవులచేత తన చిత్రాలకు పాటలను రాయించేవారు. కవితకు పట్టాభిషేకం చేయించారు. దాసరి పద్మ నిర్వహణా సామర్థ్యంతో ఆమె నిర్మాతగా దాసరి నారాయణ రావు 'తారకప్రభు' సంస్థ ఆరంభించి దాదాపు ఏభయి చిత్రాలు నిర్మించారు. తాతామనవడు లగాయితు చాలా చిత్రాలకు ఆయనకు కేంద్ర, ప్రాంతీయ పురస్కారాలు లభించాయి. అవార్డు అందుకున్న ప్రతి సందర్భంలో ఆయన మరిచిపోకుండా యీ అవార్డు గౌరవం 'నా ఒక్కడిదేకాదు, మా యూనిట్ అందరి కృషి ఉంటేనే యీ చిత్రం

తయారయింది' అని చెప్పేవారు. దర్శకుడిగా,నిర్మాతగా, రచయితగా, నటుడిగా, పాటల రచయితగా ఆయనకు పంచముఖ బ్రహ్మగా పేరుండేది నిజానికి ఆ మేరకు శ్రమించేవారు. ఎప్పుడూ విసుక్కునేవారు కాదు, కోపం చాలా తక్కువ. చిన్నా, పెద్ద అందరినీ సమానంగా గౌరవించేవారు. అందుకే యీవేళ ఆయన అనంతలోకాలకు తరలి వెళ్లిపోతుంటే ఆకాశం చిల్లులు పడి, కన్నీరు కారుస్తున్న దృశ్యంలో అతిశయోక్తిలేదు. అది ఆయన హిమవన్నగమంత వ్యక్తిత్వానికి నిలువెత్తు సాక్ష్యం.

దాసరి జీవితంలో ఒకరోజు, ప్రతిరోజు...

చెన్నై త్యాగరాయనగరులో బజుల్లా రోడ్ ఎప్పుడూ సందడిగా ఉంటూ ఉండేది. కారణం ఒకవైపు ఎన్.టి.రామారావుగారి యిల్లు, సరిగ్గా ఎదురుగా దాసరిగారి విడిది ప్రాంగణం. ఉదయం ఆరుగంటలు అయ్యేసరికి దాసరిగారు మేడమీద నుండి కిందకు దిగివచ్చి, తన ఆఫీసులో అతిథులకోసం, ఆత్మీయుల కోసం సిద్ధంగా ఉండేవారు. ఆయన ఎదురుచూసింది, ఆశపడింది బడాబడా నిర్మాతలకోసం కాదు. నిర్మాతలనేవారు అదో పెద్ద 'క్యూ'. అంతకంటే మిన్నగా, ఆత్మీయంగా చిన్నచిన్న కళాకారులకోసం, అవకాశాలను అన్వేషిస్తూ వచ్చే వర్ధమాన సాంకేతిక ప్రజ్ఞావంతులకోసం ఆయన సంసిద్ధంగా ఉండేవారు. అప్పటికే కనీసం ఒక వందమంది ఆయన 'దర్శనంకోసం' సిద్ధంగా ఉండేవారు. ఇంతమందిలో అందరికీ కుర్చీలు, సోఫాలు వుండవుకదా! అలావచ్చిన ఆశావహులు చాలామంది చోటు వున్నంతవరకు ఇంటి వరండాలో ఉండి, ఆ తరువాత యింటి కాంపౌండ్‌లో సర్దుకుని, యింకా మిగిలివున్నవారు బజుల్లా రోడ్‌మీద నిలబడేవారు. వీరందరిని దాసరి సోదరులు..శ్రీరామచంద్రునివంటి దాసరి అన్నగారయిన వెంకటేశ్వరరావు చాలా క్రమశిక్షణతో ఆర్గనైజ్ చేసి ఒక్కొక్కరిని దాసరిగారి ఆఫీసురూములోకి పంపుతూ, 'త్వరగా రావాలి, యింకా చాలామంది వెయిటింగ్‌లో ఉన్నారు' అంటూ అతి సౌమ్యంగా చెప్పేవారు. అలా ఒక్కొక్కరు లోపలికి వెళ్లి, దాసరిగారికి అభివందనం చేసి, వేషం కావాలనో లేక టెక్నీషియన్‌గా ఉద్యోగం కావాలనో చెపితే,, దాసరి ఎవరినీ నిరుత్సాహపరచకుండా, సాధ్యమైనంతవరకు షూటింగ్ డేట్స్ కూడా చెప్పి సంతోషంగా పంపేవారు. ఆ యింటికి వచ్చి, నిరాశగా వెళ్లినవారు ఉండేవారేకాదు. అలాంటి యింటర్వ్యూలకు ఆరుగంటల నుండి మూడుగంటలకాలం సరిపోయేది. అవతల షూటింగ్‌కు వెళ్లాలి. వెంటనే ఆయన డ్రెస్ చేసుకుని, సిద్ధం అయి కారెక్కి, ముగ్గురు అసిస్టెంటులను తనతో కూర్చోబెట్టుకుని షూటింగుకు బయలుదేరేవారు. షూటింగు ప్రయాణం సమయంలోనే ఆయన కార్లో ఉన్న టేప్ రికార్డర్‌తో ఆరోజు జరిగే షూటింగ్ సీన్‌కు సంబంధించిన డైలాగులు డిక్టేట్ చేసేవారు. కో డైరెక్టరు, అసిస్టెంటు డైరెక్టర్లు రికార్డింగు చేస్తూనే ఉండేవారు. దాసరిగారు షూటింగు సీను డిక్టేట్ చేయటం ఆ కారెక్టరు 'యాక్ట్' చేయవలసిన, అందించవలసిన 'ఎక్స్‌ప్రెషన్'తో కలిపి చెప్పేవారు. వెనుక, ముందు ఉండే వేరే కార్ల ప్రయాణికులకు యిది ఆశ్చర్యంగా ఉండేది. వెంటనే సెట్స్‌కు చేరి, కెమెరామన్‌కు లైటింగ్ పొజిషన్ చెప్పేవారు. లైటింగ్ రెడీ అయ్యేలోగా ఆర్టిస్టులకు చక్కగా, పిల్లలకు ప్రేమలో పాఠాలు చెప్పినట్లు సీను వివరించేవారు. ఆర్టిస్టులు డైలాగు కాపీ తీసుకుని నేర్చుకునేవారు. ఈ టైములో వచ్చిన కొద్దిపాటి 'గ్యాప్' ఖాళీలో కూడా, తన మ్యూజిక్ డైరెక్టరును పిలిపించుకొని, వెంటనే తయారుచేయవలసిన పాట సిట్యుయేషన్ గురించి చెప్పేవారు. ఇక మధ్యాహ్నం కొద్దిపాటి భోజనం, చాలీచాలని విశ్రాంతి. ఇలా రాత్రి రకరకాల సృజనాత్మక కార్యక్రమాలకు జీవంపోసి..సరిగ్గా మెయిన్ హాలులోని గడియారం పన్నెండుగంటలు కొడితేనే ఆయన తిరిగి మేడమీదకు వెళ్లి అలసటతో ఆదమరచి నిద్రపోయేవారు. డిన్నరు కూడా మరిచిపోయేవారు. అలా రోజు గడిచాక, మర్నాడు సూర్యోదయం, ఆరుగంటలకు అభిమాన సందోహం..యిదీ ఆ మహనీయుని జీవితంలో ఒకరోజు, ప్రతిరోజు..పాతికేళ్ల మహాప్రస్థానం!

మహామనిషి జీవితంలో మధుర ఘట్టాలు..

అదో అద్భుతమైన జీవనం, తరతరాలకు ఆదర్శం. సినిమా రంగం. యీ 85 సంవత్సరాల చరిత్రలో ఎందరో మహనీయులు

వచ్చారు. వారివారి వంతుగా చక్కని చిత్రాలను యీ కళామతల్లికి కానుకలుగా యిచ్చారు. కొందరు కొన్ని రంగాలలో అనన్య సేవలు అందించి, అపూర్వ ప్రశంసలు అందుకుంటే మహనీయులందరి నిష్క్రమణాన్ని ఒక్కడై, ఒకే ఒక్కడై భర్తీచేసిన దాసరి నారాయణ రావు. ఆయన సినీకళామతల్లికి ప్రియమైన పుత్రుడని చెప్పటానికి నిదర్శనం, ఆయన ప్రతిభ రంగానికి పంచిపెట్టటమే. దర్శకుడుగా, నటుడిగా, రచయితగా, పాటల రచయితగా, నిర్మాతగా ఒక వ్యక్తి యిన్ని బృహత్ కార్యక్రమాలు ఎలా చేశారా? అని ఆశ్చర్యపోతాం. దానికి కారణం ఒకటే. ఆయనకు తన వృత్తిపట్ల వున్న ఏకాగ్రత. ఆయనకు ఆశ, శ్వాస కూడా సినిమారంగమే. ఆ మహనీయుని జీవితంలో మధుర ఘట్టాలు అసంఖ్యాకం. చరిత్ర పుస్తకాలు శాశ్వతంగా మెరుస్తాయి, కనువిందై కన్నీరు జాలువారుస్తూ పలకరిస్తుంటాయి. ఆ చరిత్ర మాయదు, దాగదు.

* దాసరిగారికి రంగస్థలం పట్ల అవ్యాజమైన అనురాగం ఉండేది. పాలకొల్లులో స్నేహబృందంతో కలిసి ఎన్నో నాటకాల్లో నటించారు. రచనలు చేసి ఆనాటి పాలకొల్లు యువతకు ఆదర్శంగా నిలవటం మాత్రమేగాక, ఆయన అడుగుజాడల్లో ఎందరో నిలిచారు. ఆయన జన్మస్థలం పాలకొల్లుకు రుణపడి ఉన్నారో లేక పాలకొల్లు గౌరవాన్ని జాతీయస్థాయికి తీసుకువెళ్లిన ఘనత ఆయన వహించారా? అన్న ప్రశ్నలకు జవాబులు వెదకవలసిందే.

* ఉద్యోగనిమిత్తం ఆయన 1960 ప్రాంతంలో హైదరాబాదులో నివాసం ఏర్పరచుకున్నా, మనసంతా చెన్నై మీద ఉండేది. వెంటనే కొత్తజీవితం ఆరంభించేందుకు అన్వేషణ చేస్తూ చెన్నైలో అడుగు పెట్టారు. ఆ వేళ చెన్నై నగరం ఆయనకు పలికిన స్వాగత వచనాలే

నేటికీ భారతీయ సినిమా మంగళ మనోహర వాద్యాలు.

* తొలిసారి అవకాశం యిచ్చిన వారిదే గొప్పతనం. దాసరిగారిని దర్శకుడిని చేసిన నిర్మాత రాఘవ 'తాత-మనవడు' చిత్రంతో దాసరి పది చిత్రాలకు సరిపడే కీర్తిప్రతిష్ఠలు సంపాదించారు. 'తాత-మనవడు' చిత్రానికి 1974 ఆగస్టు 15వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేతులమీదుగా వెండి నంది అందుకోవటం, తొలిసారిగా చిత్రదర్శకునిగా ఆయనకు ఆశీరామృతం.

రెండవ కుమారుడు, కోడలు, మనవరాలితో దాసరి

* సినిమాపరిశ్రమనుండి ఎన్నో ఆశలు పరిభ్రమించాయి. అవకాశాలు ఆయన్ను చుట్టుముట్టాయి. అయినా ఆయన తాత్కాలిక ప్రలోభాలకు వెళ్లక, అతి తక్కువ చిత్రాలతో ముందుకుసాగారు. ఆయనకు మంచి కథలమీదనే అపారమైన విశ్వాసం. దానికి చక్కని నిదర్శనం 'స్వర్గం-నరకం'. ఈ చిత్రంలో ఆచారి పాత్ర విన్న కొందరు సీనియర్ నటులు ఫక్కున నవ్వారు కనుకనే ఏమాత్రం మొహమాటం లేకుండా ఆయనే ఆ పాత్రను ధరించి, తన ప్రతిభను మరోసారి వెలిగించారు.

* ఆ తరువాత ప్రతి సంవత్సరం పదిచిత్రాలకు తక్కువకాకుండా దర్శకత్వం వహించి, విడుదలచేశారు. ఆయనకు తోడునీడగా ఎందరో ప్రతిభావంతులు ఉన్నా తుదినిర్ణయం ఆయనదే. రాత్రివేళ షూటింగులు ముగించుకున్నా, ఆయన రాత్రి 12 వరకు స్టోరీ డిస్కషన్‌లోనే కూర్చొనేవారు. గడియారం పన్నెండు కొడితేనే ఆయనకు టైము గుర్తుకువచ్చేది. అలా 151 చిత్రాలకు దర్శకత్వం వహించారు. దాదాపు 50 చిత్రాలను ఆయన తన స్వంత బ్యానర్‌తోనే నిర్మించారు.

* ఆయన అవార్డులకు ఆశపడలేదు. లాబీయింగ్ చేయలేదు. అవార్డు ఆయన్ను వెదుక్కుంటూ వచ్చి, ఆయన కంఠాభరణాలుగా నిలిచాయి. జాతీయస్థాయిలో 'కంటే కూతుర్నే కను' (1998), 'మేఘ సందేశం' (1983) చిత్రాలు అవార్డులు అందుకున్నాయి. అలాగే రాష్ట్రనందులు నడిచి ఆయన యింటికి చేరిన చిత్రాలు..కంటే కూతుర్నే కను, మామగారు, బంగారు కుటుంబం, మేఘసందేశం, స్వర్గం-నరకం, సంసారం సాగరం, ప్రేమాభిషేకం. ఇవిగాక 'ఫిలింఫేర్' పురస్కారాలు అందించిన చిత్రాలు..గోరింటాకు, ప్రేమాభిషేకం, మేఘ సందేశం.

* ఆయనకు, ఆయన చిత్రాలకు వచ్చిన అవార్డులన్నీ ఒక ఎత్తు అయితే, 2001సంవత్సరంలో 'ఫిలింఫేర్' బహుకరించిన 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు దాసరి ఖ్యాతిని నేల నాలుగు చెరగులా విస్తరింపజేసింది. అలా సాగిన చలనచిత్ర పురస్కారాలకు లెక్కలేదు. ఆయనకు ఆ పరమాత్ముడు బహుకరించిన గొప్ప అవార్డు ధర్మపత్ని దాసరి పద్మ. నోరు ఎంతదో, మనసు యింకా పెద్దది. 'బోళా శంకరుడి'లా నాలుగు కేకలు వేసినా, ఎదుటివారి ఆకలి తెలిసిన వ్యక్తి దాసరి పద్మ. ఆమె నాయకత్వంలోనే ఇల్లు నడిచింది, చిత్రాలు నిర్మాణం అయ్యాయి.

* ఆ తరువాత రాజకీయాల్లో ప్రవేశించిన దాసరివారు కాలక్రమేణా ఆరోగ్య కారణాలతో రాజకీయాలనుంచి తప్పుకున్నారు. ఇంతలో పద్మగారు వెళ్లిపోవటంతో, ఆయన జీవితంలో పెద్ద కొరవ ఏర్పడింది. ఇప్పుడు ఈయనా వెళ్లిపోయారు. అనంతలోకాలలో ఉన్న పద్మను ఆత్మీయంగా పలకరించే ఉంటారుగా! అది జన్మజన్మల బంధం!.

అంబరాన్ని తాకిన ఆణిముత్యాలు

దాసరివారి సినీపయనంలో దాదాపు 150 చిత్రాలు వెలుగు చూశాయి. అందులో చాలావరకు విజయవంతం..సుమారు 80. కానీ ప్రతిచిత్రంలో ఒక ప్రత్యేకత చూపించి, తనదైన ముద్ర వేసుకోవటం ఒక్క దాసరివారికే చెల్లింది. అందుకు ఎంతో కృషికావాలి, ఆలోచన ఉండాలి, పండిన మేధస్సు ఉండాలి. ఇవన్నీ కలిశాయి కనుకనే ఆయన అంబరాన్ని తాకిన ఆణిముత్యాలను భావితరాలకు తనదైన, మనసైన కానుకగా అందించి వెళ్లారు.

ఆయన దర్శకత్వం వహించిన తొలిచిత్రమే ఒక ఆణిముత్యం. హీరోలనే వారి చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న పెద్ద నిర్మాతలకు యీ చిత్రం ఒక కనువిప్పు. నిజానికి 'తాత-మనవడు'లో ముగ్గురూ హీరోలే. ఎస్.వి.రంగారావు, కైకాల సత్యనారాయణ, రాజబాబు.. ఇలా ముగ్గురితో హిట్ చేయాలంటే గొప్ప సాహసమే. ఆ తరువాత కొంతకాలానికి దాసరి అందించిన చిల్లరకొట్టు చిట్టెమ్మ (1979) అప్పటికే ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రసిద్ధికెక్కిన నాటకం. రచయిత దాసం గోపాలకృష్ణ. అయినా ఎవ్వరూ పట్టించుకోని యీ నాటకానికి అద్భుతమైన చలనచిత్రరూపం అందించిన ఘనత దాసరిదే. ఎవరూ ఊహించని విధంగా అన్ని పాత్రలతో సమానంగా మాడా వెంకటేశ్వర రావుకు కూడా (చూడు పిన్నమ్మా, పాడు పిల్లడు) స్టార్ వాల్యూ అందించిన చిత్రం యిది. 1978లో విడుదలయిన 'కటకటాల రుద్రయ్య'లో గొప్ప విశిష్ట లక్షణం, హీరో యిమేజ్‌నీ, విలన్ యిమేజ్‌నీ ఆయన సమ్మేళనం చేశారు. కృష్ణంరాజు ప్రతిభను ఎంతో విస్తృతంగా తెలుగువారికి చూపిన చిత్రం 'కటకటాల రుద్రయ్య'. అదే సంవత్సరం విడుదలయిన 'శివరంజని' యిప్పటికీ వాడని, మనసు వీడని చిత్రం. ఎన్నిసార్లు చూసినా కొత్తగా ఉంటుంది. నటి జయసుధను కొత్త లావణ్యంతో చూపే చక్కని ప్రయత్నంలో సంగీతం బాగా సహాయపడింది. 'జోరుమీదున్నావు తుమ్మెదా..నీ జోరెవరికోసమే తుమ్మెదా?'..ఎలా మరిచిపోగలుగుతారు. 1979 సంవత్సరపు 'గోరింటాకు' ఒక దృశ్యకావ్యం. హీరోలకు, హీరోయిన్లకు వారిమధ్య ఉండే అనుబంధానికి కొత్త నిర్వచనం చెప్పటం 'గోరింటాకు' చిత్రం ద్వారా దాసరి వారికే సాధ్యం అయింది. చాలాకాలానికి మహానటి సావిత్రికి నీరాజనం అర్పించిన యీ చిత్రం అరుదయిన తెలుగుచిత్రం. తమిళ సుజాతను తెలుగువారి స్వంతం అనే భావన కలిగించటంలో దర్శకుని నైపుణ్యం తెలుస్తుంది. 1980 సంవత్సరపు చిత్రం 'దీపారాధన'లో ముగ్గురు హీరోలు.. శోభన్‌బాబు, మోహన్‌బాబు, మురళీమోహన్. హీరోయిన్ జయసుధ. అల్లురామలింగయ్య పోషించిన చిన్న పాత్ర కూడా ఆకట్టుకుంది. స్నేహానికి ఉండే పవిత్రతకు మనోహరంగా అద్దంపట్టిన చిత్రం. ఆ తరువాత 1981

మరపురాని సంవత్సరం. రెండు చక్కని చిత్రాలు.. ప్రేమాభిషేకం,ప్రేమమందిరం విడుదల య్యాయి. ఈ చిత్రాల సక్సెస్ రేషియోలో చాలా వ్యత్యాసం ఉన్నా, రెండిటి నిర్మాణం లో పడిన కృషిలో ఎక్కడా రాజీలేదు. ఈ చిత్రాల జ్ఞాపకాలు మధురంగా నిలిచిన సమయంలో, 1982..బొబ్బిలిపులి చిత్రం విడుదలయి, దాసరి ఖ్యాతిని భారతదేశం నలుమూలలా వ్యాపింపజేసింది. అంతకు క్రితమే విడుదలయిన 'ఏడంతస్తుల మేడ' ఓ మంచి సామాజిక చిత్రం. అలాగే 'సర్కస్ రాముడు' ఆర్థికంగా విజయం సాధించినా, తతిమా చిత్రాల కవితా వైభవంతో పోలిక లేనేలేదు. 1983 లో వెరైటీగా అందించిన ఎం.ఎల్.ఏ. ఏడుకొండలు' చిత్రం అందరినీ ఒకస్థాయిలో ఆకర్షించటంలో అదే హిందీ చిత్రాన్ని దాసరిగారు 1984లో 'ఎంఎల్ఏ రామ్ అవతార్'గా నిర్మించారు. కానీ యీ కథ హిందీ ప్రేక్షకులకు దూరంగా నిలిచిపోయింది. ఆ తరువాత అందించిన అద్భుతచిత్రం 'బంగారు కుటుంబం'. నటుడు సత్యనారాయణ నిర్మాత. అగ్రశ్రేణి తారాగణం యీ చిత్రంలో ఉన్నప్పటికీ దాసరి పోషించిన కోయంబత్తూరు చెట్టియార్ పాత్ర తొలివరసలో నిలిచింది. ఇలా సాగిన ఆయన చలనచిత్ర అద్భుతయాత్ర రానురాను వేగం తగ్గింది. కానీ ఆయనలో ఉత్సాహం తగ్గలేదు. అందుకే ఒకమెట్టు తగ్గిన చిత్రాలు సమ్మక్క సారక్క, చిన్నా, రైఫిల్స్, యంగ్ ఇండియా చిత్రాలు అందిస్తూ యివన్నీ అధిగమించాలన్న మహదాశయంతో 2011లో 'పరమవీరచక్ర' చిత్రానికి ఆయన అహర్నిశలు కృషి ధారపోశారు.

అంతటి వైభవాన్ని తెలుగువారు ఎందుకు ఆదరించలేదో అంతుపట్టని ప్రశ్న. ఎట్టకేలకు ఎక్కడినుండి వచ్చిందో 2014 'ఎర్రబస్సు'యీ మహనీయుని అంతిమ యాత్రకే శాశ్వత నిష్క్రమణకే వచ్చింది? బస్సుల మాట ఎందుకు? మనం చూడలేదుగాని, ఆయన అన్నంపెట్టి, దీపం వెలిగించిన ఎన్నో కుటుంబాలవారు ఆయనకోసం తెచ్చేవుంటారు ఒక పుష్పకవిమానం! కాదంటారా?

సినీ నాయకుడిగా..

రఘుపతి వెంకయ్యకు నిజమైన వారసుడు దాసరి. దాదాపు వందేళ్ల క్రితం ఫొటోగ్రఫీ శాఖ ప్రోత్సాహంతో మచిలీపట్నం నుండి చెన్నై వెళ్లి అక్కడే సినిమారంగం జన్మించ టానికి శ్రీకారం చుట్టిన రఘుపతి వెంకయ్య కలల పంట దాసరి. ఈ ఇద్దరిలోను ఉన్న బలమైన, ఆదర్శమైన లక్షణం, సలక్షణం సినిమారంగం మూడు పువ్వులు, ఆరుకాయలుగా అభివృద్ధిచెందాలని, ఎన్నో వేల కుటుంబాలకు యిక్కడ ఉపాధి లభించాలని, యీ కుటుంబాల్లో జన్మించినవారు యింకా పెద్ద చదువులు చదివి, తెలుగింట విజయపతాకాలను ఎగురవేయా లని ఆశలు, ఆశయాలు. రఘుపతి వెంకయ్య చీకట్లో నుండి వెలుగుబాటలు చూపారు. ఆ వెలుగుబాటలను దేదీప్యమానంచేసింది దాసరి నారాయణరావు. దాసరి నారాయణరావుగారు దర్శకత్వం వహించిన చిత్రాలలో కనీసం ఒక వెయ్యిమంది కళా కారులు, టెక్నీషియన్లు యిలా పరిశ్రమకు పరిచయం అయి, ఆయనపేరు నిలిపారు. ఆయన గౌరవాన్ని యినుమడింపజేశారు.

ఒకవైపు యింత బిజీగా ఉంటూనే, దాసరి చెన్నై నుండి హైదరాబాదుకు సినిమారంగాన్ని తరలించ టానికి కృషిచేశారు. పెద్దలందరిని కలిసి సన్నకారు కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఉపాధికల్పనకు, విద్యాప్రమాణాల ప్రగతికి తోడ్పడ్డారు. వారందరు ఆయన్ను 'గురువు'గా ఆత్మీయంగా పిలుచుకున్నా, నిజంగా ఆయన ఒక పెద్దదిక్కు.

తెలుగు నిర్మాతల మండలి, ఆంధ్రప్రదేశ్ ఫిలింఛేంబర్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థలకు ఆయన అండగా నిలిచారు. ముఖ్యంగా తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షునిగా ఉంటూ ఆయన చేసిన నిర్ణయాలు యిప్పటికీ చాలావరకు అమలులో ఉన్నాయి. ఆ నిర్ణయాల చాటున ఆయన ఆశయం చిన్న నిర్మాత బతికితేనే సినీ పరిశ్రమ పచ్చగా ఉంటుంది..అన్న భావనతోనే టాక్స్ మినహాయిం పులకు చాలా కృషిచేసేవారు. నిర్మాతల మండలిని ఆయన శక్తిమంతంచేశారు. పబ్లిసిటీ నిబంధనల విషయంలో క్రమశిక్షణకు నియమాలు ఏర్పరచారు. సినీరంగానికి ఆ సమయానికి ఎలాంటి నాయకత్వం అవసరమో, సరిగ్గా ఆయన అందుకే చెన్నై వచ్చారా? అన్న స్థాయిలో హైదరాబాదులో ఎనలేని కృషిచేశారు.

అప్పటికీ ఒకవైపు ఆరోగ్యం వద్దని వారిస్తున్నప్పటికీ 'ఫరవాలేదులే' అంటూ ప్రతి సభకు పిలుపులను అందుకుని తప్పక వెళ్లే వారు. చిన్నా, పెద్దా అందరినీ మనసారా ఆశీర్వదించారు. కానీ, యివ్వాళ ఆయన మన మధ్య లేరు. ఆయన ఆశీస్సులు, ఆశలు, ఆశయాలు శాశ్వతం! అజరామరం! ఆయన భౌతికంగా సాగిపోయినా ఆకీర్తి పతాక చిరకాలం సినీ వీధుల్లో రెపరెపలాడుతూనే ఉంటుంది! పూలజల్లు కురిపిస్తూనే ఉంటుంది.

చెట్ల సంరక్షణకు ట్రీ అంబులెన్స్!

పర్యావరణ పరిరక్షణ, అందులో చెట్లకు ఉన్న ప్రాధాన్యత పట్ల ఇటీవల చైతన్యం పెరగటం తెలిసిందే. అయితే మనుషులే కాదు, చెట్లు కూడా అనారోగ్యం పాలవుతాయి. కానీ వాటిని పట్టించుకునే వారే అరుదు. చెట్లు డాక్టర్ల వద్దకు వెళ్లలేవు. కాబట్టి మనమే వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవి ఆరోగ్యవంతంగా లేకపోతే కారణాన్ని కనుగొని, వాటికి వైద్యం చేయాలి. అందుకే మన దేశరాజధాని ఢిల్లీలో చెట్లకు కూడా సకాలంలో వైద్యం అందించే ఏర్పాట్లు చేశారు. న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌డిఎమ్‌సి) వారు ఇందుకోసం ప్రత్యేకించి ఓ అంబులెన్స్‌ను, సిబ్బందిని ఏర్పాటుచేశారు.

దీని ప్రారంభం గురించి చెప్పాలంటే... 2009లో వర్షాకాలం అయిపోగానే న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 100 చెట్ల వేళ్లు బయటికి వచ్చేశాయి. వాటి వయసు 25 ఏళ్లు మాత్రమే. వందేళ్ల వయసున్న చెట్ల వేళ్లు భూమి లోతుల్లో బాగా పాతుకునిపోయి భారీ వర్షాలను తట్టుకుని నిలబడగలిగాయి. అదిగమనించి 2010 ఫిబ్రవరిలో ఎన్‌డిఎమ్‌సి తొలిసారిగా ఓ ట్రీ అంబులెన్స్‌ను ఏర్పాటుచేసి, ఆ ప్రాంతంలోని చెట్ల సంరక్షణకు శ్రీకారం చుట్టింది.

లుట్యన్స్ ఢిల్లీలో చాలావరకు చెట్లు 20వ శతాబ్దం మొదట్లో అంటే 1911–1926 ప్రాంతంలో నాటినవేనంటారు ఎన్‌డిఎమ్‌సి అసిస్టెంట్ డైరెక్టర్ జితేందర్ కౌశిక్. వందేళ్ల వయసు పైబడ్డ ఈ చెట్లు గత ఏడేళ్లుగా ఆరోగ్య సమస్యలనెదుర్కొంటున్నాయి. ట్రీ అంబులెన్స్ ద్వారా వాటికి వైద్యం అందడంతో అవి ఆరోగ్యాన్ని పుంజుకున్నాయి.

ఎన్‌డిఎమ్‌సి వారి ట్రీ అంబులెన్స్‌లో క్రిమిసంహారకాలు, ఫంగిసైడ్లు, కీటక సంహారకాలు ఉంటాయి. అంతేకాదు చెట్ల ఆకులను కడిగి శుభ్రపరచడానికి మోటారుకు ఓ పొడవాటి పైప్‌కూడా జతచేశారు. చెట్లు పొడవుగా ఉంటాయి కాబట్టి 60 అడుగుల చెట్ల పైభాగాన్నయినా చేరేందుకు వీలుగా ఓ నిచ్చెన కూడా ఇందులో ఉంటుంది. సాధారణంగా ఈ చెట్లన్నీ పురుగులు, కీటకాలు, ఫంగస్‌లతో ఉంటుంటాయి. ఇదేకాక పెద్ద చెట్లకు చెట్టు మానుపై బొరియలు ఏర్పడడటం మరో సమస్య. చెట్లకు ట్రీట్‌మెంట్ చేయటానికి సూపర్‌వైజర్ రోతష్ శర్మ, డ్రైవర్ బెగ్రజ్, అనోఖేలాల్, సునీల్ ఉన్నారు. ఈ టీమ్‌లో గతంలో మరో ఇద్దరు కూడా ఉండేవారు. కానీ వారు రిటైర్ కావటంతో వీరు నలుగురే ఉన్నారు. డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో, పూసాలోని ఇండియన్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్‌లో, ఢిల్లీలోని పురానా ఖిలా నర్సరీలో గల స్కూల్ ఆఫ్ గార్డెనింగ్‌లో వీరు శిక్షణపొందారు.

'మొదటి రెండేళ్లలో మేం చెట్ల సంరక్షణగురించి ఎంతో నేర్చుకున్నాం. ఇప్పుడు చెట్లకు ఉండే ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో మేం నిపుణులమయ్యాం' అంటారు రోతష్ శర్మ. తరచు ప్రజలు

జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం

తాము చూసిన చెట్లకు ఆరోగ్య సమస్య ఉందని ఎన్‌డిఎమ్‌సి ట్రీ అంబులెన్స్ అధారిటీస్‌కి ఫోన్‌చేసి చెపుతారు. మా టీమ్ వెంటనే ప్రతిస్పందించి ఆ చెట్ల సంరక్షణకు పూనుకుంటారు. ఒకవేళ ఫోన్‌కాల్ ఏదీ రాకపోతే, మాటీమ్ అంబులెన్స్‌ను ఆయా రోడ్లపై మెల్లగా తిప్పుతూ చెట్లను పరిశీలిస్తుంది. పెద్దపెద్ద చెట్లకు ఉన్న సమస్యల్లో ముఖ్యమైంది చెట్ల మానుకు బొరియ ఏర్పడటం. మా టీమ్ చెట్టు మానుకు బొరియ ఏ కారణంగా ఏర్పడిందీ కనుగొనే ప్రయత్నం చేస్తారు. ఆ బొరియను శుభ్రంగా నీటితో కడిగి, దానికి అవసరమైన మందును స్ప్రే చేస్తారు. ఆ బొరియను థర్మోకోల్ లేదా ఫోమ్‌వంటి దానితో నింపు తారు. ఆ చెట్టు కోలుకోవడం మొదలై, ఆ చోట కొత్త కణాలు ప్రారంభమైతే, ఆ బొరియలోని మెటీరియల్‌ను తీసి వేస్తారు. అంతకుముందు చెట్టుకు ట్రీట్‌మెంట్ అయ్యాక ఆ చెట్టు బొరియను సిమెంట్ లేదా కాంక్రీట్‌తో నింపేవారు. అయితే సిమెంట్, కాంక్రీట్‌లో చెట్టుకోలుకోవడాన్ని అడ్డుకుంటాయని, కొత్తకణాల పెరుగుదలను కూడా నిరోధిస్తాయని గుర్తించి ఆ పద్ధతిని మానివేశారు. అందుకు బదులుగా థర్మోకోల్, ఫోమ్ వాడసాగారు. ఫలితాలు బాగున్నాయి. వ్యాధి మరీ ఎక్కువగా ఉన్న చెట్లకు మాను చుట్టూ ఐరన్ రాడ్‌లను ఫిక్స్‌చేసి చెట్టుకు సపోర్ట్‌నిస్తారు. దాంతో చెట్టు కొత్తకణాలు చక్కగా వృద్ధిచెందుతాయి.

కాలుష్యం ఎక్కువగా ఉన్న ఢిల్లీ లాంటి నగరంలో చెట్ల ఆకులకు ఉండే రంధ్రాలు మూసుకుపోయి, కిరణజన్య సంయోగక్రియను అడ్డుకుంటాయి. ఈ సమస్య నివారణకు పది, పదిహేను రోజుల కొకసారి చెట్ల ఆకులను నీళ్లతో శుభ్రంచేస్తున్నారు. వర్షాలు సరిగా లేనప్పుడు ట్రీ అంబులెన్స్ చెట్ల నీటి అవసరాల బాధ్యతను కూడా తీసుకుంటుంది. ట్రీ అంబులెన్స్ టీమ్ చేపట్టే మరో బాధ్యత ..అవసరమయితే చెట్లను మరో ప్రాంతానికి తరలించటం. నగరాలు కాంక్రీట్ జంగిల్స్‌గా మారిన ఈ కాలంలో చెట్ల చుట్టూకూడా రోడ్లు, పంపులు మొదలైనవి ఉండి ఆ చెట్టుకు కావలసిన వసతి తగ్గిపోయి, ఎదగటం అసాధ్యమవుతోంది. అటువంటి చెట్లను దగ్గరలోని మరోచోట ఉన్న గార్డెన్‌కో, పార్క్‌కో తరలిస్తారు. 'ప్రస్తుతం ఢిల్లీలో ఒక్క ట్రీ అంబులెన్స్ మాత్రమే ఉంది. మరిన్ని అంబులెన్స్‌లను ఏర్పాటుచేయాలన్న ఆలోచనలున్నాయి. గత మేలో పంజాబీ బాగ్‌లో ఉన్న పెద్ద చెట్టు జబ్బుపడింది. హైకోర్టువారు ఒక ఆర్డర్ పాస్‌చేస్తూ ట్రీ అంబులెన్స్‌వారిని ఆ చెట్ల సంక్షేమం చూడవలసిందిగా ఆదేశారు' చెప్పాడు జితేందర్ కౌశిక్.

కేవలం ఢిల్లీలోనే కాకుండా భారత్‌లో ఉన్న అన్ని నగరాలలో ఇటువంటి ట్రీ అంబులెన్స్‌లను ఏర్పాటుచేస్తే చెట్లకు వైద్య సదుపాయం ఏర్పడి, ఆ చెట్లు అంచనాలను మించి, మరెన్నో ఎక్కువ సంవత్సరాలు కళకళలాడుతూ ఉంటాయి.

కృతి

కొత్తపంథాలో కొనసాగిన నవల



ప్రథమ పురుషలో తమ ఆత్మకథనే చెప్పుకున్నా రా అని అనుకునేంత సహజంగా సాయిలక్ష్మి చాగంటి 'మాతృఘోష' నవలను రాశారు. నాటకాలు రాసిన అనుభవం సైతం ఉన్నా నవలలో నాటకీయత కనిపించదు. ఒక మధ్యతరగతి మాతృమూర్తి పొట్ట పోసుకోవటానికి తన జీవిత ప్రస్థానంలో ఎదుర్కొన్న ఢక్కాముక్కీలు, కష్టాలు, కడగళ్లు, కొద్దిపాటి సంతోషాల్ని మనతో షేర్ చేసుకున్నట్లు అనిపిస్తుంది. ఏదో ఓ ఈవెంట్ ఆర్గనైజ్ చేయటానికి స్పాన్సరర్‌ను వెతుక్కునే క్రమంలో కథ మొదలై ముప్పయ్యేళ్ల కాలచక్రాన్ని వెనక్కి తిప్పి బాల్యంతో మొదలై, చదువు, పెళ్లి, కాపురం, మాతృత్వం, ఉద్యోగం ఇలా సాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసి బతికి బట్టకట్టి తన పిల్లల భవిష్యత్తులోకి ఆశావహంగా చూస్తూ నవల ముగుస్తుంది. పుట్టిపెరిగిన పల్లె, సమిష్టి కుటుంబం, పెళ్లిళ్లు, పేరంటాళ్లు, పండుగలు, దాంపత్య జీవితం, అందివచ్చిన ఉద్యోగాలు, అరాకొరా జీతాలు..ప్రపంచమే మనముందు పరిచినట్లు అనిపిస్తుంది. ఏ రచనైనా మూసపద్ధతిలో కాకుండా విభిన్నరీతిలో, భిన్న కోణంలో ఆవిష్కరిస్తేనే ఆ రచన పదికాలాలపాటు పచ్చగా వర్థిల్లుతుందని విశ్వసించే ఈ రచయిత్రి తన నవలను కొత్తపంథాలో కొనసాగించినట్లనిపిస్తుంది.

(మాతృఘోష- నవల: సాయిలక్ష్మి చాగంటి; వెల:రూ.150; ప్రతులకు: సాయిలక్ష్మి చాగంటి, ఫ్లాట్ నం. 196,197 ఫ్లాట్ నం.205 బాలాజీ విహార్, ఫేజ్-1, కల్యాణ్ నగర్ హైదరాబాద్-38)

-కూర చిదంబరం

చక్కని కథ, చిక్కని కథనం

మృత్యువు రాక ముందే తెలిస్తే ఆ వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుంది? తనులేని తన కుటుంబం గురించిన ఆలోచనలు ఎలా ఉంటాయి..అర్ధాంగి తన మరణం తో జీవితాంతం మోడులా మిగులుతుందన్న ఊహ అతణ్ని మరింత బాధిస్తుంది. ఆ స్థితిలో ఆ వ్యక్తి ఏం చేస్తాడు? ఈ ప్రశ్నకు జవాబు పోలంరాజు శారద నవల 'సంధ్యారాగం'లో దొరుకుతుంది. ఇందులో చంద్రంకు క్యాన్సర్ అని తెలియడం..అది చేయిదాటిందని తెలిసి, తన భార్య సంధ్య గురించి కలవరపడతాడు. ఆమె వితంతువయితే తిరిగి పెళ్లి కావటం కష్టమని, ముందే తన నుంచి విడిపోతే భర్త బాధించి, విడాకులిచ్చాడన్న సానుభూతితో మళ్లీ పెళ్లి సులభంగా అయ్యే అవకాశం ఉంటుందని ఆలోచిస్తాడు. అందుకే ఆ క్షణంనుంచి తనంటే సంధ్యకు విరక్తి కలిగేలా నటిస్తుంటాడు. అతడిలో మార్పు ఆమెకు అర్థంకాదు. తప్పని పరిస్థితిలో అత్తిల్లు విడిచి పుట్టిల్లు చేరుతుంది. చివరకు భర్త మరణించిన వార్త పేపర్లో చూసిన ఆమె స్థాణువవుతుంది. తనకోసమే అందరూ అలా ప్రవర్తించారని తెలుసుకుంటుంది. అత్తమామల ఆలనాపాలనే తన కర్తవ్యంగా భావిస్తుంది. అంతలో అత్తమామలకు ఆసుపత్రిలో పరిచయమైన సూర్యం మళ్లీ కలుస్తాడు. తన భార్య కూడా గతించిందని చెపుతాడు. అతడి పిల్లలు సంధ్యకు దగ్గరవుతారు. చివరకు చంద్రం కోరుకున్నట్లుగానే సంధ్య జీవితం మళ్లీ చిగురిస్తుంది. ఆపకుండా చదివించే చక్కని, చిక్కని నవల ఇది.

(సంధ్యారాగం: పోలంరాజు శారద; వెల: రూ80; ప్రతులకు: అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు)

-జె.శ్యామల

ఓ మంచి ప్రయత్నం...



కవిత్వం, ఆధ్యాత్మిక వ్యాసం, స్థల చరిత్ర.. రాయడంలో సిద్ధహస్తుడైన బహుగ్రంథకర్త ఎస్.ఆర్. భల్లం తాజాగా భట్టరాజుల కుల చరిత్రను వివరిస్తూ ఓ గ్రంథాన్ని వెలువరించారు. భట్రాజులంటే పొగిడే వారు, వందిమాగధులని ప్రాచుర్యంలోకి రావడం దురదృష్టకరమంటారు రచయిత. నిజానికి భట్టరాజులది రాజర్షి సంప్రదాయం. విశ్వామిత్రుడు వీరికి మూల పురుషుడు. బ్రాహ్మణుల మాదిరి సంప్రదాయ సాహిత్యం మీద ఆధిపత్యం పొందిన భట్టరాజులు మిథిల, పంజాబ్ ప్రాంతాలనుండి దక్షిణాపథానికి వలస వచ్చినట్టు చరిత్ర. ఋగ్వేదానికి, యుజుర్వేద మంత్రాలకు, ఈశానోపనిషత్తునకు, మనుస్మృతికి, శతపథ బ్రాహ్మణానికి యిలా అనేక భాష్యాలు రాసినవారు భట్టరాజ కులశ్రేష్ఠులే. భట్టరాజులు కొందరు బ్రాహ్మణులుగా, మరికొందరు క్షత్రియులుగా వినుతికెక్కారు. జ్ఞాన ప్రవృత్తిలో జీవించడం భట్టజాతీయుల ధర్మం. సత్యసాయిబాబా, సికరాజు, రాళ్లబండి కవితాప్రసాద్, బిరుదురాజు రామరాజు, షణ్ముఖి ఆంజనేయరాజు, యామినీ కృష్ణమూర్తి, సినీ నటి ప్రభ..యిలా అసంఖ్యాకమైన జాతిరత్నాలను సమాజానికి అందించింది భట్టరాజీయులే. 'బతుకమ్మ' భట్టరాజ కుల ఆడబడుచే నన్న వాదన కూడా ఉంది. భట్టజాతి స్వరూప స్వభావం, వైభవం, పూర్వాపరాలు లోతుగా చర్చిస్తూ, ఆ జాతి సమగ్ర చరిత్రను గ్రంథస్థం చేసిన మంచి ప్రయత్నం యిది.

(భట్టరాజ చరిత్ర: ఎస్.ఆర్.భల్లం; వెల: రూ.150; ప్రతులకు: విశాలాం ధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ; నవచేతనా పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్)

-రమణ వెలమకన్ని

ఇంటింటా ఉండవలసిన పుస్తకం



ఎన్ని సిరులున్నా ఆరోగ్య సిరి లేనిదే మనిషి సుఖసంతోషాలతో జీవించలేడు. మన ఆరోగ్యం చాలా వరకు మన చేతుల్లోనే ఉంటుంది. నేటి రోజుల్లో ఆరోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్య ఎక్కువైన సంగతి తెలిసిందే. మరో వైపు వైద్యం ఖర్చులు మితి మీరిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అందరికీ అందుబాటులో ఉండి, ఆరోగ్య సమస్యలను నివారించే, ఒకవేళ సమస్య ఉంటే, దాన్ని నిర్మూలించే గృహవైద్యం గురించి డా.చిట్టిభొట్ల మధుసూదనశర్మ యం.డి.(ఆయు)..'మనకోసం-మన వైద్యం' పేరిట ఓ మంచిపుస్తకాన్ని వెలువరించారు. గృహవైద్యానికి అదనపు ఖర్చేమీ ఉండదు. చాలావరకు ఇంట్లో వంటకు వాడే సరుకులే ఉంటాయి. ఈపుస్తకంలో 61 అధ్యాయాలలో వివిధ ఆరోగ్య సమస్యల గురించి వివరించి, ఆయా సమస్యలకు గృహ వైద్యం తెలియజేశారు. ఈ పుస్తకం చదవటం వల్ల ముందుగా పాఠకుడికి వివిధ వ్యాధుల పట్ల చక్కటి అవగాహన ఏర్పడుతుంది. ఆరోగ్యసమస్యలను సులువుగా నివారించుకునే పద్ధతులు తెలుసుకోగలుగుతారు. ఒకవేళ అలోపతి వంటి వైద్యవిధానాలను అనుసరిస్తున్నా అదే సమయంలో ఈ గృహవైద్యం కూడా అనుసరించవచ్చు. దానివల్ల ప్రతికూల ప్రభావాలేమీ ఉండవంటారు రచయిత. ఇంటింటా ఉండవలసిన పుస్తకమిది.

(మనకోసం-మనవైద్యం: డా.చిట్టిభొట్ల మధుసూదన శర్మ; వెల: రూ. 150; ప్రతులకు: ఎమెస్కో బుక్స్ ప్రై.లి., 1-2-7, బానూ కాలనీ, గగన్‌మహల్‌రోడ్, దోమలగూడ, హైదరాబాద్-500029, తెలంగాణ)

-ప్రభాస

సార్థక ప్రేమ

కస్తూరి మురళీకృష్ణ

చుట్టూ చూశాడు రాపెటో.

ఎటు చూసినా భూమి కనిపిస్తోంది. దూరంగా సముద్రం నీరు కనిపిస్తోంది.

భూమిపై ఎలాంటి ముదుతలు లేవు. ఎత్తుపల్లాలు లేవు.

అయినా అతడికి 'రసోలో' కనబడటంలేదు.

రసోలో కనబడకపోతే దిగులుగా ఉంటుంది రాపెటోకి.

తనెవరో? ఇక్కడ ఎందుకు ఉన్నాడో? రాపెటోకి అర్థంకావటంలేదు.

ఇక్కడ అతడికి తోడు 'రసోలో' మాత్రమే.

అయితే, రసోలో కూడా ఎప్పుడూ అతడి వెంట ఉండదు. ఆమెకు ఇష్టమైనప్పుడు అతడిని పిలవటానికి వస్తుంది.

అతడు పిలిచినప్పుడు రాదు. ఆమెకు నచ్చినప్పుడు వస్తుంది.

అతడికీ బల్లపరుపు భూమిని, నీటినీ చూస్తూంటే మనసులో ఏవేవో అస్పష్టమైన ఊహాలు కలుగుతుంటాయి. ఏదేదో చేయాలని అనిపిస్తుంది. కానీ అదేమిటో తెలియదు. ఆ సమయంలో అత్యంత తీవ్రమైన అసంతృప్తి కలుగుతుంది. అసంతృప్తి ఆవేశానికి దారితీస్తుంది.

అలాంటి సమయాల్లో 'రసోలో' సాంగత్యం అతడికి సాంత్వననిస్తుంది.

వారిద్దరి మధ్య ఎలాంటి సంభాషణ జరగదు.

ఆమె వస్తుంది. ఆమెని చూడగానే అతడి గుండె కొట్టుకోవటం ఆగి మళ్లీ కొట్టుకోవటం మొదలవుతుంది. కానీ అతడి గుండె కొట్టుకునే విధానం మారిపోతుంది.

అది శరీరంలోపల ఆనందతాండవం చేస్తున్నట్టుంటుంది.

ఉక్కిరిబిక్కిరి అవుతాడు. ఊపిరి అందదు.

ఆమెని చూస్తూనే ఉండాలనిపిస్తుంది.

ఆమె కళ్లల్లోకి చూస్తూంటే ఆకాశం దాటి లోలోతుల ప్రయాణిస్తూ, ఆకాశానికి ఆవల దాగి ఉన్న ఈ అత్యద్భుతమైన సత్యాలను ఆవిష్కరిస్తున్న భావన కలుగుతుంది.

ఇద్దరూ మాట్లాడుకోకుండా మౌనంగా పక్కపక్కన కూర్చోవటమే అద్భుతమైన అనుభవంలా అనిపిస్తుంది.

'ఆమె తన పక్కన ఉండటమే తనలో జగజ్జేత అయిన భావనను కలిగింపజేస్తుంది' అనుకున్నాడు రాపెటో.

అలా ఎందుకు అనిపిస్తుందో అతడికి అర్థంకావటంలేదు.

తనలోని ఏదో గొప్ప లోపం 'రసోలో' సాంగత్యంలో తీరుతుందన్న భావన కలుగుతుందతనికి. రసోలో వల్ల తాను సంపూర్ణుడవుతున్న భావన కలుగుతుంది.

అంతలో అతని కళ్లు మెరిశాయి. అతనిలో సందిగ్ధాలు, సంశయాలు, ఆలోచనలు, ఆవేదనలు క్షణంలో మాయమయ్యాయి.

దూరం నుంచి 'రసోలో' వస్తూ కనిపించింది.

ఆమె వయ్యారపు నడక వెనుక అడుగులో అడుగు వేస్తూ ఆమె వెంటనే వస్తున్నాయి ఆమె పెంచే పశువులు.

ఇది కూడా 'రాపెటో'కు ఆశ్చర్యం కలిగిస్తుంది.

ఈ సృష్టిలో అనేక రకాల ప్రాణులున్నాయి. ఇవి ఎందుకోసం?

అతడికి అన్నిటిలోకీ బాగా నచ్చిన జంతువు, అతడిలాగే పర్వతాకారంలో ఉండే రాక్షసబల్లి (రాపెటోసార్).

దాన్ని తన వాహనంలా వాడుకుని భూమిపై అటూ ఇటూ తిరుగుతూంటే ఎంతో ఆనందంగా ఉంటుంది.

కానీ, 'రసోలో' వెంట వస్తున్న పశువులను చూస్తూంటే, చిన్నచిన్న ఆటబొమ్మలు గుర్తుకు వస్తున్నాయి. గమ్మత్తుగా ఉన్నాయవి.

వాటిని చూస్తూంటే ముచ్చటగా అనిపిస్తోంది.

ఇంతలో అతని కళ్లు చిన్నవయ్యాయి.

ఇన్నిరోజులూ గమనించలేదు, ఆ పశువుల కాలి గుర్తులు భూమి మీద గీతలు గీస్తున్నట్టున్నాయి.

ఎప్పటినుంచో అతడికి ఒక ఆలోచన ఉంది.

అతడికి భూమిని చీల్చుకుని చెట్లు మొలవటం ఎంతో విచిత్రంగా అనిపించేది. మామూలుగా మొక్కలు ఎంతోనాజూకయినవి. అతడు తన రాక్షస చేతులతో వాటిని క్షణాలలో పీకి నలిపి పారేయగలడు. అంతటి బలహీనము, సున్నితము అయిన మొక్కలు అతి కఠినము అయిన భూమిని తమ మెత్తటి వేళ్లతో చీల్చి పైకి ఎదగటం అతడికి ఎంతో ఆశ్చర్యము, అద్భుతము అనిపిస్తుంది.

మొక్కలు భూమిలోంచి వస్తాయని గ్రహించిన అతడు భూమిని చీల్చి చూడాలని ప్రయత్నించాడు రాక్షస శక్తి గల అతడికి తన చేతులతో భూమిని తవ్వటం సాధ్యంకాలేదు.

ఎంతో పరిశీలించిన తరువాత విత్తనాలుంటాయని, విత్తనాలు భూమిలో పాతితే మొక్కలు మొలుస్తాయని గ్రహించాడు. కానీ విత్తనాలు పాతేందుకు భూమిని తవ్వాలంటే అతని శక్తి సరిపోవటంలేదు. అదే అతడికి అత్యంత ఆశ్చర్యం కలిగించే విషయం.

రాక్షస బలుడయిన తనకి సాధ్యం కాని విషయం తాను చిదిమితే చితికిపోయే మృదువైన మొక్కలకు సాధ్యమౌతోంది!

అప్పటి నుంచి ఎలా భూమిని తవ్వాలా అన్న ఆలోచనతో గడిపేడు రాపెటో.

ఇప్పుడు (రసోలో' వెనుకే వస్తున్న పశువులు భూమిపై ఏర్పాటు చేస్తున్న గుర్తులను చూస్తూంటే అతడికి ఆలోచన వచ్చింది.

తాను మొక్కలను నాటాలనుకుంటున్న భూమిపై ఈ పశువులను పరుగెత్తిస్తే తాను కష్టపడనవసరం లేకుండానే భూమి తవ్వటం అయిపోతుంది. ఆపై తాను విత్తనాలను నాటితే మొక్కలు వచ్చేస్తాయి. అలా వచ్చి మొక్కలు భూమిని చీల్చుకుని రావటం తాను చూడవచ్చు. వాటికి అంత శక్తి ఎలా వస్తోందో తెలుసుకోవచ్చు అనుకున్నాడు రాపెటో.

'రసోలో' దగ్గరకు రాగానే ఆత్రంగా అడిగాడు.

'నాకు నీ పశువులను కాస్సేపటికికోసం ఇస్తావా? వాటిని నా భూమిలో పరుగెత్తిస్తాను. మొక్కలు నాటుతాను'.

ఆమె అతడివైపు చూసి నవ్వింది.

'ఎందుకివ్వాలి నా పశువులను నీకు?'

అతడికి బాధ కలిగింది. తామిద్దరి నడుమ ఎంత సాన్నిహిత్యం ఉందంటే తనవన్నీ ఆమెవి, ఆమెవన్నీ తనవి అనుకున్నాడు. తనకూ ఆమెకూ నడుమ ఎలాంటి భేదభావాలు లేవనుకున్నాడు.

అతడి ముఖం చూసి నవ్విందామె.

'నీకూ నాకూ నడుమ సాన్నిహిత్యం ఉంది. నన్ను కలవాలని నువ్వు ఎదురుచూస్తావు. నిన్ను కలవాలని నేను ఎదురుచూస్తాను. కానీ మనం ఎప్పటికీ కలిసి ఉండాలన్న ఆలోచన నీకు రాలేదు. ఎందుకని?'

అతడు అర్థంకానట్టు ఆమె వైపు చూశాడు. 'మనం కలుస్తూనే ఉన్నాంకదా? నా ఇల్లు నాది. నీ ఇల్లు నీది. నువ్వు నీ ఇంటికి వెళ్తావు. మళ్లీ వస్తావు. అంతేకదా?' అయోమయంగా అడిగాడు.

ఆమె పగలబడి నవ్వింది. 'నువ్వు అమాయకుడివి. కానీ నీ అమాయకత్వంలోనే మాయ దాగుంది. నువ్వు పురుషుడివి. నీకు సుఖం కావాలి. కానీ బాధ్యతలు వద్దు. నేను స్త్రీని. నాకు సుఖం కన్నా బాధ్యతల ప్రాధాన్యం ఎక్కువ. అందుకే సృష్టిలో చూడు... పురుష ప్రాణులు సుఖంకోసం వెంపర్లాడతాయి. కానీ ఆడ ప్రాణులు మాత్రం బరువు బాధ్యతలను తలకు ఎత్తుకుంటాయి. పురుష ప్రాణికి బాధ్యతను నేర్పుతాయి'.

అతడు అర్థంకానట్టు చూశాడు.

'నీకు నా పశువులు కావాలి కదా?'

తల ఊపాడతడు.

'నన్ను నీదాన్ని చేసుకో. నా పశువులు ఎప్పటికీ నీతోనే ఉంటాయి. నేనే నీ దాన్ని అయినప్పుడు పశువులూ నీవి అవుతాయి'.

అతడు ఆమె వైపు సంతోషంగా చూశాడు.

'నువ్వు నా దానివే. నిన్ను నా దానిలా చేసుకోవటం ఎలా?'

'నువ్వు నా వాడివి కావాలి'.

'నేను నీ వాడినే. మళ్లీ నీ వాడిని కావటం ఎలా?'

'ఎలాగంటే మనసా, వాచా, కర్మణా నువ్వు నాతోనే ఉంటానని ప్రమాణం చేయాలి. నా బాగోగులు, మంచి చెడ్డలు బాధ్యత స్వీకరిస్తానని ప్రమాణం చేయాలి. నేనూ అలాగే ప్రమాణం చేస్తాను. చేసిన ప్రమాణానికి ఇద్దరం కట్టుబడి ఉండాలి'.

అతడు తల ఊపాడు.

'ఉట్టిగా తల ఊపితే కాదు, గట్టిగా కట్టుబడి ఉండాలి'.

'అలాగే' అన్నాడు రాపెటో.

'అయితే అంతకుముందు నువ్వోపని చేయాలి'

ప్రశ్నార్థకంగా చూశాడు ఆమె వైపు.

'మనం ఉండటానికి ఇల్లు కావాలి. పిల్లలు ఆడుకోటానికి స్థలం కావాలి. భూమి ఇలా బల్లపరుపుగా ఉంటే ఏం బాగుంటుంది? భూమిపైన ఎత్తుపల్లాలుండాలి. పిల్లలు ఎక్కి దూకటానికి పలు సాధనాలుండాలి'.

అతడు ఆమె వైపు చూశాడు.

ఎన్నాళ్లుగానో అతడిని వేధిస్తున్న సమస్య స్వరూపం తెలియటమే కాదు, తన సమస్యకు పరిష్కారం కూడా దొరికింది.

ఇన్నాళ్లూ ఈ బల్లపరుపుగా ఉన్న భూమిని చూస్తుంటే అస్పష్టంగా తనలో కలిగిన ఆలోచనల అసలు స్వరూపం అతడికి అర్థమయింది.

తాను చిత్రలేఖకుడు. తనలో చిత్రలేఖన కళా సముద్రం పరవళ్లు తొక్కుతోంది.

ఎగసెగసి పడుతున్న అలలతో తనని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

తనకు దాని హోరు తెలుసు. దాని తాకిడి తెలుసు. కానీ దాని స్వరూపం తెలియదు.

ఇప్పుడు 'రసోలో' తనలో అస్పష్టంగా ఎగసెగసి పడుతున్న కళాతృష్ణ స్వరూపాన్ని బోధపరచింది. తనకు మార్గదర్శనం చేసింది. తనలో ఆమెలో ఉన్న అసలు మనిషిని తట్టిలేపింది.

ఇదేనా ప్రేమంటే? ఇదా ప్రేమ ఫలితం?

ఒకరి ద్వారా మరొకరు స్ఫూర్తిపొంది తమ జీవితాలను అర్థవంతం చేసుకుని ఆనందంగా జీవనం సాగించటమేనా ప్రేమ?

వెంటనే రెట్టించిన కళావేశంతో అతడు ఎదురుగా ఉన్న భూమి అనే కాన్వాసుపై ప్రకృతి చిత్రం గీయసాగాడు.

మట్టంతా పెద్ద గోడలా పేర్చి సముద్రం నీటికి అడ్డుకట్టకట్టాడు. అలా ఏర్పడింది 'ఇటాప్సీ' సరస్సు.

తామిద్దరి జీవనం కోసం ప్రత్యేకంగా భూమిని ఇతర ప్రాంతాల నుండి వేరుచేశాడు (మడగాస్కర్ ద్వీపం గోండ్వానా ల్యాండ్ అనే భూమినుంచి వేరు పడిందని శాస్త్రవేత్తలు భావిస్తారు) బండరాళ్లను కొండలా పేర్చాడు. (ఇలా ఏర్పడినవే మడగాస్కర్‌లోని మరోమోక్రో, ఆంద్రికజిత్రా వంటి కొండలు)

పిల్లలు ఆడుకోవటానికి వీలుగా మార్గాలు తవ్వాడు. (మడగాస్కర్‌లోని పలు కెనాల్స్ ఇలా ఏర్పడ్డాయి)

తన చిత్రలేఖనం పూర్తిచేసి 'రసోలో' వైపు గర్వంగా చూశాడు.

రసోలో సంతృప్తిగా అతడిని దగ్గర తీసుకుని భుజంపై తలవాల్చింది.

ఆమె పశువులు భూమిపై కదం తొక్కటం ప్రారంభించాయి.

ఏర్పడ్డ నదులు జలాలతో ఆ ప్రాంతంలో పంటలు పండించటం ప్రారంభించాడు రాపెటో.

అలా వారి ప్రేమ జగతికి ఆనందదాయకం అయింది.

****

మడగాస్కర్ పురాణ కథలలో మడగాస్కర్ భౌగోళిక స్వరూపాన్ని ఏర్పరచిన దైవంగా రపెటోను, అందుకు ప్రేరణనిచ్చిన మనిషిగా 'రసోలో'ను కొలుస్తారు. వారిద్దరి దివ్యప్రేమను కొనియాడతారు.



కుందేలు తెలివి

కథ

ఓ అడవిలో తెల్లని కుందేలు చెంగుచెంగున దూకుతూ చిన్న పండ్లు, లేత ఆకులు తింటూ అందంగా తయారైంది. ఒకరోజు జిత్తులమారి నక్క, కుందేలును గమనించి 'అబ్బ! కుందేలు ఆరోగ్యంగా, బాగా బలిసి ఉంది. దీన్ని తింటే నాకు రెండురోజులు ఆకలి వెయ్యదు. మంచి చేసుకుని ఏదోవిధంగా దీన్ని తిని వెయ్యాలి' అనుకుంది.

అలా ఒకరోజు మెల్లిగా కుందేలు దగ్గరకు వెళ్లి 'తమ్ముడూ! ఎన్నాళ్లు ఇలా ఆకులు, అలములు ఇక్కడ దొరికే పండ్లు తింటావు. మా పెరట్లో మంచి క్యారెట్ మొక్కలు ఉన్నాయి. మా ఇంటికి వచ్చి నీకు కావలసినన్ని రుచికరమైన క్యారెట్లు తినవచ్చు' అని చెబుతూ కుందేలును ఒడిసి పట్టుకోబోయింది.

కుందేలు నక్క జిత్తుల్ని అర్థంచేసుకుని 'మీ ఇంటికి వస్తాన్లే' అంటూ చెంగున దూకి పరుగెత్తింది. అలా నక్కకు భయపడి పరుగెత్తి, పరుగెత్తి ఓ గుహలో దూరింది. అందులో ఒక సింహం ఉంది.

కుందేలును చూసి సింహం ఆశ్చర్యపోయింది. ఒక చిన్న కుందేలు తనను చూసి భయపడకుండా తన గుహకు రావడమేమిటి అనే అనుమానం వచ్చి 'ఏం కుందేలూ! నేనంటే భయంలేదా నీకు?' గర్జించి అడిగింది.

సింహాన్ని చూసి కుందేలు ఆశ్చర్యపోయి, భయపడిపోయింది. అయినా సమయస్ఫూర్తితో ఇలా అంది.. 'సింహం మహారాజా! నక్క నన్ను తినాలని చూస్తోంది. అందుకే మీ శరణుజొచ్చాను, మీరే నన్ను కాపాడాలి' అని దీనంగా వేడుకుంది.

చిన్న కుందేలు మాటలకు, సింహం జాలిపడుతూ ఇలా అంది..' నీవేం భయపడకు కుందేలు బాబూ..నీవు నక్క దగ్గరికి వెళ్లి ఆ పెద్ద చెట్టు దగ్గరకు తీసుకురా, నేను ఆ చెట్టు వెనక దాక్కుంటా. నక్క చెట్టు దగ్గరకు వచ్చినపుడు నేను చెయ్యాల్సింది చేస్తాను, నీవేం భయపడకు' అంది.

'సరే సింహంరాజా!' అంటూ నక్కకు కనబడేటట్లు కుందేలు అడవిలో తిరగసాగింది.

'ఏం కుందేలు తమ్ముడూ?' అంటూ నక్క దగ్గరకు రాసాగింది.

'నక్కన్నా, నీకొక మంచి వార్త చెప్పాలి, ఆ పెద్ద చెట్టు దగ్గరకు రా, ఓ పెద్ద జంతువు చచ్చిపడి ఉంది, నీకు కావలసినంత మాంసం దొరుకుతుంది, నీవు ఐదు రోజులు ఇక వేటకు వెళ్లనక్కరలేదు' దూరంనుంచే మెల్లగా చెప్పింది.

పెద్ద జంతువు మాంసం అనగానే నక్కకు నోరూరి, మాంసంమీద ఆశ పెరిగిపోయింది. కుందేలు పరుగుపరుగున పెద్ద చెట్టు వద్దకు వెళ్లింది. దాన్ని అనుసరిస్తూ నక్క పెద్ద చెట్టు వద్దకు వచ్చింది.

చెట్టుచాటున దాగిన సింహం చెంగున దూకి నక్క మెడను పట్టుకొంది.

నక్క లబోదిబోమంది, వదిలిపెట్టమని సింహాన్ని వేడుకుంది.

'అబ్బో! నీ సంగతి తెలియంది ఎవరికి? నా ఆహారాన్ని కూడా నీవే తినేయాలని చూస్తున్నావు' అంటూ ఒక్క పంజా దెబ్బతో నక్కని చంపేసింది.

సింహం మాటలు అర్థంచేసుకున్న కుందేలు, చెంగున దూకి 'మహారాజా, మీమేలును మరచిపోలేను. నేను తొందరగా మా తమ్ముడి వద్దకు వెళ్లాలి' అని చెంగున దూకుతూ సురక్షిత ప్రదేశానికి వెళ్లిపోయింది.

-కంచనపల్లి వేంకట కృష్ణారావు

రంగులు వేయండి

పిల్లలూ! కుడివైపు ఇచ్చిన సూచనల ప్రకారం ఆయా అంకెలున్న చోట ఆయా రంగులు వేయండి.

దారి చూపుతారా



నీడ నింపుదాము

బాలగీతం

మండకే ఎండ
బైటకెళ్లకుండ
అడుగు వేయకుండ
ఆటలాడకుండ
చెట్లనీడలాడ
చెట్లు లేకపాయె
వాడలోన ఆడ
నీడ కరువాయె
దారిలోని చెట్లు
నేలకొరిగిపోయె
చెట్లు కొట్టివేయ
పర్యావరణానికి చేటాయె
చేసుకున్న తప్పుకు
చెంపలేసుకుని
ఇంటింటిముందు
చెట్లు పెంచుదాము
నీడ నింపుదాము
ఊరంత వనము చేసి
ఉడుకు తరుముదాము
ఆటలాడుకొని
పాట పాడుదాము
అమ్మ, నాన్న, తాతతో
హాయిగా వుందాము

-సామలేటి లింగమూర్తి
సిద్దిపేట.

హలో ఫ్రెండ్...

చిన్నారుల ప్రశ్నలకు

వార్త సిఎండి, మేనేజింగ్ ఎడిటర్

గిరీష్ అంకుల్ సమాధానాలు

టి.జయకాంత్, తెనాలి.

ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్తే. నేను ఏడో తరగతి చదువుతున్నాను.చెట్ల ఆకులు పసుపుపచ్చగా మారి రాలిపోతుంటాయి కదా. అలా పసుపు రంగుకు మారటానికి కారణం ఏమిటి? దయచేసి వివరించండి.

జవాబు: జయకాంత్! ఆకుపచ్చగా ఉన్న ఆకులు కొన్ని రాలిపోవడానికి ముందు పసుపు, ఎరుపు రంగుల్లోకి మారిపోతుంటాయి. దీనికి గల కారణం తెలుసుకోవాలంటే ముందుగా ఆకురాలు తత్వాన్ని అవగాహన చేసుకోవాలి. కొన్ని రకాల చెట్లు ప్రతి ఏడాదీ ఆకులను రాలుస్తాయి. మరికొన్ని చెట్లు సంవత్సరం పొడుగునా ఆకులు కొద్దికొద్దిగా రాలుస్తూనే ఉంటాయి. ఈ తరహా చెట్ల ఆకులలో జరిగే రంగుల మార్పును మనం పెద్దగా గమనించం. ఆకులు రాలడమనేది ఆయా చెట్లకు చాలా ఉపయోగం. ఒక రకంగా ఆ సమయం వాటికి విశ్రాంతి కాలమని చెప్పాలి. ఆకులు రాలిన తర్వాత చెట్లకు నూతన జవసత్వాలు వస్తాయి. రాలే ముందు ఆకులు బాగా పక్వానికొచ్చి, పసుపు, ఇటుక, ఎరుపురంగుల్లోకి మారిపోతాయి. వాస్తవానికి చెట్టుకు ఆహారం లభింపచేసేది ఆకులు అందించిన కర్బన పదార్థాలే. ఇతర జీవరాశుల మాదిరిగానే చెట్లు కూడా వ్యర్థపదార్థాలను తయారుచేసి విసర్జించవలసి ఉంటుంది. ఈ దృష్ట్యా శరదృతువు వచ్చిన తరుణంలో ఆకులు రాల్చే చెట్లు ముందుగా ఆకులలోని కర్బన పదార్థాలను తీసుకొని, వ్యర్థపదార్థాలను ఆకుల రూపంలో వదిలేస్తుంది. ఈకారణంగానే ఆకులు పసుపు, ఎరుపు రంగుల్లోకి (కర్బనం లోపించడం మూలంగా) మారిపోయి, రాలిపోతుంటాయి. వసంతకాలం రాగానే చెట్టు తన జీవ విధులను తిరిగి ప్రారంభిస్తుంది. నూతన జీవంతో కొత్తకొత్త ఆకులను వెలువరిస్తుంది.

పి. రమ్య, నిజామాబాద్.

ప్రశ్న: గిరీష్ సంఘీ అంకుల్ గారికి నమస్తే. నేను ఏడో తరగతి చదువుతున్నాను. నిద్ర మనిషి మెదడుకు ఉపయోగపడుతుందా? దయచేసి చెప్పండి.

జవాబు: రమ్యా! నిత్యజీవితంలో కొత్తకొత్తనైపుణ్యాలను, నిర్వహణా సామర్థ్యాలను పెంచుకోవడానికి మెదడు పనితీరులో నిద్ర దోహదపడుతుంది. మన వృత్తి, ప్రవృత్తులలో ప్రావీణ్యాన్ని సాధించేందుకు నిద్ర ఒక అనూహ్యమైన విధానంలో మెదడుకు సహకరిస్తుంది. సృజనాత్మకత పెంపొందడంలో కూడా నిద్ర పాత్ర చాలా కీలకమైంది. మెలకువతో ఉన్నప్పుడు సమాచారాన్నంతటినీ సమీక్షించుకుని, ధృవపరచుకోవడానికి మెదడుకు నిద్ర తోడ్పడుతుంది. ఆలోచనలకు కావలసిన శక్తిని తిరిగి నింపుకోవడానికి అనవసరమైన అంశాలను, ఆయా వివరాలను మెదడులోనుంచి తొలగించడానికి నిద్ర ఉపయోగపడుతుంది.

వాన్నా క్రై.. గ్లోబల్ కష్టం

సురేశ్ వెలుగూరి

వాన్నా క్రై? గత మూడు వారాలుగా ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ వినియోగదారుల్లో తీవ్ర భయాందోళనల్ని కలిగిస్తున్న పదమిది. బహుశా గత ఇరవై ఏళ్లలో టెక్ ప్రపంచాన్ని ఇంతగా భయపెట్టిన వైరస్ లేదేమో! వైరస్ అంటే ఇదేదో అల్లాటప్పా వైరస్ కాదు. ఒక ప్రత్యేకమైన, థిక్ కాన్‌సంట్రేట్‌తో రాసిన భైవల్లరీ రాన్సమ్ కోడ్. సింపుల్‌గా చెప్పాలంటే డీకోడ్ చేయడానికి వీల్లేని విధంగా రాసిన వైరస్ కోడ్. ఇది మీ కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లతో మీకు యాక్సెస్ లేకుండా చేస్తుంది. తిరిగి మీ కంప్యూటర్ మీ అధీనంలోకి రావాలంటే తమకు ఇంతమొత్తం (రాన్సమ్‌గా) చెల్లించాలంటూ షరతులు విధిస్తుంది.

నెట్ వర్క్ ఆధారంగా నడిచే వైరస్!

వాన్నా క్రై వైరస్ సృష్టికర్తలు దీనిని కంప్యూటర్లలోకి చొప్పించడానికి నెట్‌వర్కును ఆధారం చేసుకున్నారు. ఇంటర్‌నెట్ ద్వారా వినియోగదారుల ఈమెయిల్స్‌కు ఏదో ఒక లింక్ పంపిస్తూ, దానిని క్లిక్ చేయమని కోరతారు. క్లిక్ చేశామా, ఇకంతే! మీ కంప్యూటర్ పూర్తిగా వారి అధీనంలోకి వెళ్లిపోతుంది. కనీసం 300 డాలర్లు (భారతీయ కరెన్సీలో ఇరవైవేలరూపాయలు దాటి) చెల్లిస్తేనే మీ కంప్యూటర్‌లోని ఫైళ్లన్నిటినీ ఎన్‌క్రిప్ట్ చేసేస్తుంది. వాటిని డీక్రిప్ట్ చేయాలంటే వారడిగిన మొత్తం చెల్లించుకోవాల్సిందే! ఈ మొత్తాన్ని కూడా డబ్బు రూపంలో కాకుండా బిట్ కాయిన్ల రూపంలో చెల్లించాలని షరతుపెడుతోంది. ఈ వైరస్‌ను తామే రూపొందించామని 'షాడో బ్రోకర్స్' అనే గ్రూప్ ప్రకటించుకుంది.

విషమ పరిస్థితుల్ని సృష్టించిన వైరస్

ప్రపంచవ్యాప్తంగా కొన్ని లక్షల కోట్ల రూపాయల విలువైన ఇంటలెక్చువల్ ప్రాపర్టీని వాన్నా క్రై వైరస్ ఆక్రమించింది. కొన్ని వేల కోట్ల మానవ పనిగంటల శ్రమంతా ఈ వైరస్ ధాటికి గురైంది. మనదేశంలో కూడా వేలాది కంప్యూటర్లకు వాన్నా క్రై పట్టింది. తొలుత అమెరికా రక్షణ వ్యవస్థలోని కంప్యూటర్లలో ఈ వైరస్‌ను గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికి 150 దేశాల్లోని రెండు లక్షల సంస్థలకు చెందిన కంప్యూటర్లను వాన్నా క్రై ఆక్రమించింది. వాన్నా క్రై వల్ల ఎక్కువగా నష్టపోయిన దేశం యునైటెడ్ కింగ్‌డమ్. ఈ వైరస్ కారణంగా ఆ దేశంలో ఆరోగ్య వ్యవస్థ (నేషనల్ హెల్త్ సిస్టమ్) చిన్నాభిన్నమైంది. వేలాది డాక్టర్ అపాయింట్‌మెంట్లు రద్దయ్యాయి. అనేక సర్జరీలు ఆగిపోయాయి. 50మందికి పైగా పేషెంట్లు ప్రాణాపాయంలో పడ్డారు. ఆ తర్వాత గట్టి ప్రభావం టెలిఫోనికా, ఫెడెక్స్ కంపెనీలపై పడింది. ఇండియాలో కూడా కీలకమైన పలు వెబ్‌సైట్లపై దీని ప్రభావం పడింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లోని కంప్యూటర్లు, సర్వర్లపై కూడా వాన్నా క్రై ప్రభావం చూపింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి కంపెనీలు తమపై వాన్నా క్రై ప్రభావం పడలేదని బయటికి చెప్పున్నప్పటికీ, వారి డేటాబేస్‌ల నుంచి యూజర్ల కీలక సమాచారం హ్యాక్ అయిందని వార్తాసంస్థలు, టెక్ నిపుణులు పేర్కొంటున్నారు.

వాన్నా క్రై ఎలా భిన్నమైంది?

కంప్యూటర్లకు పట్టే వేలాది వైరస్‌లతో పోలిస్తే వాన్నా క్రై ఎలా ప్రత్యేకమనే ప్రశ్నకు జవాబు తెలుసుకోవాలి. మాల్‌వేర్‌ను సృష్టించడంలో ఎంతో అనుభవం ఉన్న నిపుణులు పక్కా ప్రొఫెషనలిజంతో దీనిని వృద్ధి చేశారు. ఈ ప్లానింగ్ ఎంత పక్కాగా ఉంటుందో తెలుసుకోవాలంటే.. వాన్నా క్రై నోటీసును గమనించాలి. 48 గంటల్లోపు 300 డాలర్లు చెల్లిస్తే మీ కంప్యూటర్‌లోని ఎన్‌క్రిప్ట్ అయిన ఫైళ్ల డీక్రిప్ట్ అయిపోతాయి. రెట్టింపు సొమ్ముతో మరో 48 గంటలపాటు మీ ఫైళ్లన్నీ వారి కస్టడీలో సేఫ్‌గా ఉంటాయి. మొత్తం 96గంటల తరువాత ఇకమీకెలాంటి ఆప్షన్ ఉండదు. మీ ఫైళ్లన్నీ శాశ్వతంగా డిలీట్ అయిపోతాయి.

పరిష్కారం యాదృచ్ఛికంగా బయటపడింది!

ఇంగ్లాండ్‌లోని 'క్రిప్టోస్ లాజిక్'లో పరిశోధన చేస్తున్న ఓ ఇరవై రెండేళ్ల యువకుడికి యాదృచ్ఛికంగా ఈ వైరస్ తాలూకు కిల్ స్విచ్ దొరికింది. ఈ మాల్‌వేర్ నమూనాను పరిశీలించి, ఇది అనుసంధానం చేయబడి ఉన్న డొమెయిన్‌ను అతను గుర్తించాడు. ఈ డొమెయిన్ రిజిస్టర్

మీ కంప్యూటర్ల డేటాను ఇలా సురక్షితంగా మార్చండి...

* కాస్పర్ స్కీ వంటి దృఢమైన యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్లను కంప్యూటర్‌లో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయండి. ఇప్పటివరకూ ఉన్న యాంటీవైరస్ అప్‌డేట్స్ అన్నిటినీ అప్‌డేట్ చేయండి. మరోవైపు మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ఉచితంగా అందిస్తున్న 'మైక్రోసాఫ్ట్ సెక్యూరిటీ ఎసెన్షియల్స్'ను కూడా ఇన్‌స్టాల్ చేసుకోవడం మంచిది. మైక్రోసాఫ్ట్ యాంటీ వైరస్ కన్‌ఫ్లిక్ట్ కాని వేర్ కాబట్టి, మీ కంప్యూటర్లలోని ఇతర యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్లతో పోటీపడదు. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లపై ప్రభావం చూపే వైరస్‌లను ఇది నిరోధిస్తుంది.
* మీ కంప్యూటర్‌లోని సి డ్రైవ్‌ను డిస్క్ డీఫ్రాగ్‌మెంట్ చేయండి. ఫలితంగా ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన ఫైళ్లన్నీ యథాస్థితికి చేరుతాయి.
* మీ కంప్యూటర్‌లో అనవసరంగా ఉన్న డేటాను పూర్తిగా తొలగించండి. అవసరమైన డేటాను క్రమమమైన పద్ధతిలో ఫోల్డర్లలోకి కాపీచేసుకోండి. ఇప్పుడు మీ కంప్యూటర్ మొత్తాన్నీ ఒకసారి ఫుల్‌స్కాన్ చేయండి.
* మీ కంప్యూటర్‌లో ఉన్న డేటా మొత్తాన్నీ ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్కుల్లోకి, లేదా మరొక సురక్షితమైన కంప్యూటర్‌లోకి బదిలీ చేసుకోండి. గూగుల్, యాహూ మొదలైన సంస్థలు 15 జీబీవరకూ ఉచిత డేటా స్పేస్‌ను అందిస్తున్నాయి కాబట్టి, ముఖ్యమైన ఫైళ్లను గూగుల్ డ్రైవ్‌కి కాపీ చేసుకోవడం శ్రేయస్కరం.
* రాన్సమ్ వేర్ బ్లాకర్, పాప్‌అప్ బ్లాకర్‌లను మీ సిస్టమ్ బ్రౌజర్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. అలాగే, మీ యాంటీవైరస్ అప్లికేషన్ ప్లగ్‌ఇన్ మీ బ్రౌజర్‌కి కనెక్ట్ అయిఉండేలా చూసుకోండి.

అయివుండకపోవడంతో అతడు దానిని 10.69 డాలర్లకు (సుమారు 700రూపాయలు) తన పేరున రిజిస్టర్ చేశాడు. అతను ఈ డొమెయిన్‌ను కొనుగోలు చేయగానే వాన్నా క్రై వైరస్ వ్యాప్తి చెందడం ఆగిపోయింది. అలా ఆ యువకుడు యాదృచ్ఛికంగా ఈ భయంకర మైన వైరస్ వ్యాప్తిని ఆపగలిగినప్పటికీ, వాన్నా క్రై హ్యాకర్లు తలచుకుంటే తిరిగి మరో డొమెయిన్ ద్వారా దీని వ్యాప్తిని ప్రారంభించడం పెద్ద పనేమీ కాదని నిపుణులు పేర్కొంటున్నారు.

వాన్నా క్రైని ఎలా నిరోధించవచ్చు?

వాన్నా క్రై వైరస్‌ను నిరోధించడానికి ఇప్పటికే ప్రముఖ యాంటీ వైరస్ కంపెనీలన్నీ యాంటీవేర్ ప్యాచ్‌లను అందించాయి. మైక్రోసాఫ్ట్

కార్పొరేషన్ కూడా నెట్ వర్కింగ్ వ్యవస్థల మీద దాడిని నియంత్రించే ప్యాచ్‌లను ఇనియోగదారులకు అందించింది. అయితే ఇవన్నీ కొత్తగా కంప్యూటర్లకు వాన్నా క్రై పట్టకుండా నిరోధించేవే తప్ప, ఇప్పటికే దాని ప్రభావానికి గురైన కంప్యూటర్ల డేటాను రికవర్ చేసేవికావు. క్రిప్టోస్ కుర్రవాడు వాన్నా క్రైని యాదృచ్ఛికంగా అదుపుచేసిన తరువాత గత రెండువారాలుగా ప్రపంచవ్యాప్తంగా కొత్తగా వాన్నా క్రై వ్యాపించిన దాఖలాలు లేవు. కాగా, వాన్నా క్రై బృందం ఇప్పటికే 275 కోట్ల డాలర్ల మేరకు బిట్ కాయిన్లరూపంలో సొమ్ము చేసుకుని ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

వాన్నాక్రై ప్రస్తుత స్థితి...

వాన్నా క్రై వైరస్ వ్యాప్తి ప్రస్తుతానికి ఆగిపోయినప్పటికీ, అది మరో రూపంలో విజృంభించే అవకాశం లేకపోలేదని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం డబ్బుకోసమే ఈ హ్యాకింగ్‌కి పాల్పడుతున్న హ్యాకర్లు తమ కోడ్‌ను విద్రోహశక్తులకు విక్రయించడం ద్వారా మరింత సొమ్ము చేసుకునే అవకాశాల్నీ కొట్టిపారేయలేమంటున్నారు. అదే జరిగితే సాంకేతిక రంగం మరిన్ని ప్రమాదాల్లో పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. మైక్రోసాఫ్ట్ ఆపరేటింగ్ సిస్టమ్‌లపై మాత్రమే ఈ వైరస్ ప్రభావం ఉందని, తమ కార్యకలాపాల్ని లైనక్స్ ఆపరేటింగ్ సిస్టమ్‌ల ద్వారా నిర్వహించుకోగల వెసులుబాటు ఉన్న వారు పూర్తిగా వాటిలోకి మారిపోవడం మంచిదంటున్నారు. ఇక మైక్రోసాఫ్ట్ నిపుణులు, ఎథికల్ హ్యాకర్లు మాత్రం జూన్ రెండోవారం లోగా వాన్నా క్రైకి పూర్తిస్థాయి యాంటీవైరస్:ను సృష్టిస్తామని చెపుతున్నారు. ఏదేమైనా ఇప్పటికే ఈ వైరస్ బారిన పడినవారి డేటాకి మాత్రం ఎవరూ హామీ ఇవ్వడంలేదు. కాబట్టి యూజర్లు తమ స్వీయ జాగ్రత్తల మీద ఆధారపడడమే మంచిదిగా కనిపిస్తోంది.

లినక్స్ ఓఎస్‌ల ద్వారా డేటా రికవరీ సాధ్యమే.. కంప్యూట్ గ్రీన్

వైరస్‌లు దాడిచేయడానికి అనువుకాని విధంగా రూపొందే లినక్స్ (లైనక్స్) ఆపరేటింగ్ సిస్టమ్‌ల ద్వారా వాన్నా క్రై బారిన పడిన కంప్యూటర్‌లో నిక్షిప్తమైన డేటాను రికవర్ చేయగల వీలుందని కంప్యూట్ గ్రీన్ సంస్థ నిపుణులు సూచిస్తున్నారు. లినక్స్ ఓఎస్‌తో నడుస్తున్న కంప్యూటర్‌కు వాన్నా క్రై బారిన పడిన హార్డ్ డిస్కును అటాచ్ చేసి, 'సి' మినహా మిగిలిన డ్రైవ్‌ల నుంచి డేటా రికవరీ చేసుకోవచ్చని కంప్యూట్ గ్రీన్ ప్రతినిధులు చెపుతున్నారు. పూర్తిస్థాయిలో కాకపోయినా, సి డ్రైవ్ నుంచి కూడా ఒక మేరకు డేటా రికవరీ సాధ్యపడుతుందంటున్నారు.

బిట్ కాయిన్ కరెన్సీ

డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న దశలో బిట్ కాయిన్ కరెన్సీని కూడా డిజిటల్ కరెన్సీల్లో భాగంగా గుర్తిస్తున్నారు. అమెరికా వ్యాపారవేత్తలు కామెరాన్, టైలర్ వింకెల్‌వోస్‌లు బిట్ కాయిన్ కరెన్సీని వృద్ధిచేశారు. వర్చువల్ గోల్డ్‌గా ఇది చాలా పాపులర్ అయింది. అయితే భద్రత దృష్ట్యా ఇది అంత మెరుగైంది కాదని ఆర్థిక, సాంకేతిక నిపుణులు పేరొంటున్నారు. నిలకడలేక పోవడం, విపరీతమైన బూమ్‌లకు గురికావడం, నియంత్రించగల మార్గాలు స్వల్పంగా ఉండడం మొదలైన కారణాల వల్ల బిట్‌కాయిన్ కరెన్సీని ఏ దేశాలూ చట్టబద్ధంగా అంగీకరించడంలేదు. అమెరికా మాత్రం ఒకమేరకు మద్దతునిస్తుండడంతో కాయిన్ డెస్క్, ఎక్స్ఛేంజ్‌ల సంఖ్య పెరుగుతోంది.

డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేస్తున్న భారత ప్రభుత్వం బిట్‌కాయిన్ కరెన్సీపై ప్రస్తుతం ఎటూ తేల్చుకపోతున్నప్పటికీ, నెమ్మదిగా దిరిగారాక తప్పకపోవచ్చని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటిదాకా దేశంలో ఎవరికీ వర్చువల్ కరెన్సీ వాడకానికి అనుమతినివ్వలేదని, ఎవరైనా ఉపయోగిస్తే అది వారి వ్యక్తిగత బాధ్యత మాత్రమేనని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టంచేసింది. వర్చువల్ కరెన్సీల వాడకంలో అనేక లోపాలున్నాయని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ ఆర్.ఎస్.గాంధీ ఇటీవలే హెచ్చరించారు కూడా.

వర్చువల్ కరెన్సీని సాధారణ కరెన్సీకి మార్చుకోవడం సులభమనే భావనతోనే వాన్నా క్రై వైరస్ రూపకర్తలు బిట్ కాయిన్‌ల రూపంలో డబ్బు చెల్లింపులు కోరుతున్నారు.

ఎవరికి ఎక్కువ రిస్క్?

వాన్నా క్రై వైరస్ ప్రభావం నెట్‌వర్కింగ్ వ్యవస్థల మీద పనిచేసే వారిపై ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో పాత ఆపరేటింగ్ సిస్టమ్‌లు..విండోస్ ఎక్స్‌పీ, విండోస్ 7 ఉపయోగిస్తున్న వారికి ఎక్కువ రిస్క్ ఉంటుంది. యూజర్ల మెంబర్‌షిప్ డేటాబేస్ ఆధారంగా పనిచేసేవారికి ఎక్కువ రిస్క్ ఉంటుంది. ముఖ్యంగా ఆసుపత్రులు, రైల్వేలు, ట్రాన్స్‌పోర్టేషన్ కంపెనీలు, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ వెబ్‌సైట్లపై వాన్నా క్రై వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇండివిడ్యువల్ సిస్టమ్స్‌పై పనిచేసేవారికి కూడా కొంతమేరకు రిస్క్ ఉంటుంది. మైక్రోసాఫ్ట్ వినియోగదారులందరినీ విండోస్ 10 ఆపరేటింగ్ సిస్టమ్‌కి మారిపొమ్మని సూచిస్తోంది. కానీ, ఇప్పు డిప్పుడే అంత అవసరంలేదని, మైక్రోసాఫ్ట్ ఈ క్రైసిస్‌ని కూడా తన వ్యాపార ప్రయోజనాలకు అనువుగా మార్చుకుంటోందని సాంకేతిక నిపుణులు తేల్చిచెప్తున్నారు. యాంటీవైరస్ అప్లికేషన్లను సపోర్ట్ చేసే ఏ ఆపరేటింగ్ సిస్టిమ్‌లనైనా ఉపయోగించుకోవచ్చని, ఇంటర్‌నెట్ వినియోగం విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించడం, డేటాను ఎప్పటి కప్పుడు సురక్షితపరచుకోవడం వల్ల ఎటువంటి టెక్నికల్ క్రైసిస్‌లనైనా ఎదుర్కోవచ్చని వారంటున్నారు. విండోస్ ఎక్స్‌పీ పదిహేనేళ్లకు పైగా చలామణిలో ఉండడం వల్ల, దాని గుట్టుమట్లను హ్యాకర్లు సులభంగా హ్యాక్ చేసే సామర్థ్యం ఏర్పరచుకున్నారని, ఎక్స్‌పీని మినహాయించి, విండోస్ 7,8 వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందీ లేదని నొక్కి చెపుతున్నారు. ఏది ఏమైనా, వాన్నా క్రై నుంచి విముక్తిపొందే శుభవార్త కోసం ఇంకొద్దికాలం వేచిచూడక తప్పదేమో. ■

కథ

హాస్తిమశకాంతరమంత...

– సిహెచ్.నాగార్జున శర్మ

ఉదయంపూట వాకింగ్‌కెళ్లి ఇంటికొచ్చి కాళ్లకు వేసుకున్న షూస్‌ని విప్పి ఇంట్లోకి అడుగు పెట్టానో లేదో... నా శ్రీమతి, ఆదమరచి నిద్ర పోతున్న పిల్లలిద్దరినీ నిద్ర లేపుతున్నది.

"అఖిల్... అఖిల్.. స్కూలుకు టైమవుతున్నది... ఆటోవాడొచ్చే స్తాడు. లే... లే..." అని కొడుకుని-

"ఏయ్! సుమా! ఇవాళ కాలేజీ లేదా ఏం?" అని కూతుర్ని నిద్ర లేపుతున్నది.

"లేవండ్రా!" అని నా ఉదయం పూట కార్యక్రమాలలో భాగమైన 'వాటర్ థెరపి' చేస్తూ అన్నాను.

నా మాటలకి పిల్లలిద్దరూ లేచి ఒకరినొకరు పోటీ పడ్తూ పళ్లు తోముకోవడం, స్నానాలు చెయ్యడం చేశారు.

ఇంతలో అఖిల్... అఖిల్... అంటూ శ్రీమతి నా దగ్గరికి వచ్చి "ఎక్కడండీ వాడు? మరికొద్దిసేపట్లో వాడి స్కూలు ఆటో వచ్చే స్తుంది. వాడింకా టిఫిన్ కూడా తినలేదు" అని అన్నది నాతో.

"ఇక్కడే ఎక్కడో వుంటాడు చూడు" అన్నాను, కూర్చున్నచోటు నుండి లేవకుండానే.

నా మాటలకి నా శ్రీమతి విసుక్కుపోతూ "పిల్లలెటుపోతేనేం? మీకేమీ పట్టదు. చెంబుతో నీళ్లు తాగుతూ కూర్చోనుండండి" అని ఇంటి ముందుకెళ్లి "అఖిల్... అఖిల్..." అని పిలవగానే ఎక్కడున్నాడోగానీ పరుగెత్తుకుంటూ ఇంట్లోకొచ్చాడు.

వాడింట్లోకి రాగానే వాడి చేతికి టిఫిన్ ప్లేటిచ్చి- "తింటుండు. ఈ లోపల నీకు క్యారేజీ పెట్టిస్తాను" అని వంటింట్లోకి దారి తీసింది, క్యారేజి సర్దడానికి.

* * *

"అమ్మా! నాకు జడేయమ్మా... కాలేజీకి టైమయిపోతోంది" అని అన్నది ఏడుస్తున్నట్లుగా ముఖం పెట్టి.

"ఒక్క రెండు నిమిషాలు ఓపిక పట్టవే. వాడి స్కూల్ ఆటో వచ్చేసింది. వాడికి క్యారేజీ సర్దిచ్చేసి నీకు జడ వేస్తాను" అని అన్నది.

"అంతే! ఎంతసేపు వాడ్ని స్కూలుకు తయారుచేసి పంపించడంలోనే ఎక్కువ సమయాన్ని గడిపేస్తావు. నాకు జడ వెయ్యటానికి మాత్రం నీకు టైమే ఉండదు" అని అన్నది సుమ చిరాగ్గా ముఖం పెట్టి ఏడుపు ధ్వనించిన కంఠంతో.

"స్కూలు ఆటో వెళ్లిపోవడంతో "సుమా! నీకు జడ వేస్తాను రామ్మా!" అని తల దువ్వి జడ వేస్తున్నది.

జడ వేస్తుండగా సుమ వాళ్లమ్మతో "అమ్మా! నా క్యారేజీ సర్దేశావా?" అని అడిగింది.

"అఖిల్ క్యారేజీ సర్దుతున్నపుడే నీ క్యారేజీ కూడా సర్దేశాను. నువ్వే ఇంకా టిఫిన్ తినలేదు" అని అన్నది.

"నాకిప్పుడు టిఫిన్ తినే టైం లేదు. కాలేజీకి టైమయిపోయింది" అని సుమ కాలేజికి వెళ్లడానికి పుస్తకాల సంచి, క్యారేజీ తీసుకుని సైకిల్‌మీద బయలుదేరి పోతుంటే-

"సుమా! టిఫిన్ తినిపో. ఎంతసేపు తింటావు? రెండు నిమిషాల్లో తినేసేయచ్చు... నచ్చునాగమ్మలా తినకుండా గబగబా తింటే" అని అన్నది నా శ్రీమతి.

"నీకేం చెబుతావు. తినేది నువ్వు కాదు కదా! నేను తినేది. రెండు నిమిషాల్లో టిఫిన్ తినడం నా వల్ల కాదు" అని టిఫిన్ తినకుండానే కాలేజీకి వెళ్లింది.



అమ్మాయి కాలేజీకి వెడుతుంటే వీధి మలుపు తిరిగేదాకా చూసింది. అటుతర్వాత హుష్! హమ్మయ్య!!" అని దీర్ఘమైన నిట్టూర్పుతో ఇంట్లోకొచ్చింది.

ఒకర్ని స్కూలుకు, మరొకర్ని కాలేజీకి పంపించేసరికి జడివాన కురిసి వెలసినంత పనైంది.

* * *

మా బావగారి పేరు శేఖర్. తను ఓ ప్రైవేటు కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు.

ఆయన ముందురోజు రాత్రి మా యింట్లో పడుకుని పొద్దున్నే లేచి కాలేజీకి వెళ్లే ప్రయత్నంలో వుండగా నా శ్రీమతి వారితో–

"టిఫిన్ చేసి వెడుదురుగానీ వుండండి" అని అనడంతో తను కుర్చీలో కూర్చుని నా పిల్లలు ఒకరు స్కూలుకి, మరొకరు కాలేజీకి వెడుతున్నపుడు జరిగే తంతుని గమనిస్తూ కూర్చున్నాడు.

పిల్లలు వెళ్లిపోయిన తర్వాత మా బావగారు నాతో–

"నేటి తలిదండ్రులు వారి పిల్లలను స్కూళ్లకి, కాలేజీలకి పంపించడంలో వారు పడుతున్న అవస్థలను ప్రత్యక్షంగా చూసిన తర్వాత తను స్కూలుకెళ్లి చదువుకున్న రోజులు జ్ఞాపకానికొస్తున్నాయని చెప్పడం మొదలుపెట్టాడు.

"అది 1975వ సంవత్సరం.

మా అమ్మా, నాన్నలకి మేం ముగ్గురం సంతానం. అక్కయ్య, అన్నయ్య, నేను.

నాన్న పౌరోహిత్యం చేస్తూ మమ్మల్ని పోషిస్తున్నాడు. సీలేరు దగ్గర ఓ మారు మూల పల్లె. ఆ పల్లె పేరు బుర్రావారి పల్లె. ఆ పల్లెకు వెళ్లాలంటే నడచి వెళ్లాల్సిందే. కారణం– రోడ్డు మార్గం లేదు. ఆ పల్లెలో వున్న మొత్తం ఇళ్లు యాభై. అన్నీ గుడిశెలే. ఊళ్లో ఎవరైనా జబ్బుపడితే వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే ఎద్దులబండి కట్టుకుని సీలేరుకు వెళ్లాల్సిందే. మరో మార్గాంతరం లేదు.

ఆ పల్లెలో ఒక ఎలిమెంటరీ స్కూలు. అది ఏకోపాధ్యాయ పాఠశాల. ఆ స్కూలుకు బిల్డింగు లేదు. ఆ స్కూలును నడపడం ఒక

నాన్న పౌరోహిత్యం చేస్తూ మమ్మల్ని పోషిస్తున్నాడు. సీలేరు దగ్గర ఓ మారు మూల పల్లె. ఆ పల్లె పేరు బుర్రావారి పల్లె. ఆ పల్లెకు వెళ్లాలంటే నడచి వెళ్లాల్సిందే. కారణం– రోడ్డు మార్గం లేదు. ఆ పల్లెలో వున్న మొత్తం ఇళ్లు యాభై. అన్నీ గుడిశెలే. ఊళ్లో ఎవరైనా జబ్బుపడితే వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే ఎద్దులబండి కట్టుకుని సీలేరుకు వెళ్లాల్సిందే.

చింతచెట్టు కింద. ఆ స్కూల్లో నేను ఒకటవ తరగతి నుండీ ఐదవ తరగతి వరకూ చదువుకున్నాను.

ప్రభుత్వం వారిచే నియమించిన ఏకోపాధ్యాయుడు నెలకో, రెండు నెల్లకో ఒకసారి వచ్చి పాఠశాల రికార్డులలో తను స్కూలుకు వచ్చినట్లుగా సంతకాలు చేసి, తారీఖులు వెయ్యని సెలవు చీటీలు కొన్నింటిని తన సంతకాలు చేసి వాటిని నా చేతికిస్తూ–

"ఎవరైనా స్కూలు తనిఖీకి వస్తే వారు వచ్చిన తేదీని తను ఇచ్చిన సెలవు చీటీలో రహస్యంగా ఆ తేదీని వేసి ఆ అధికారికి ఇవ్వమని చెప్పి" స్కూలును నాకప్పగించి తను వచ్చిన దారినే తిరుగుముఖం పట్టేవాడు.

* * *

సీలేరును కలుపుతూ ఒక రోడ్డు. ఆ రోడ్డునానుకుని మరొక పల్లె. ఆ పల్లె పేరు వగళ్ల. అక్కడ అప్పర్ ప్రైమరీ స్కూలు. ఆ స్కూల్లో టీచర్లు, బిల్డింగు, స్కూల్లో వుండాల్సిన సౌకర్యాలన్నీ వున్నాయి. ఆ స్కూల్లో మా అక్కయ్యను, మా అన్నయ్యను చేర్పించాడు మా నాన్న.

ఆ స్కూలుకు దగ్గరగా ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఆ ఇంట్లో పిల్లలతో పాటూ మా నాయనమ్మను వుంచాడు పిల్లలకి అన్నం వండిపెట్టడానికి.

ఇక అప్పటినుండీ వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులన్నింటినీ తీసుకెళ్లి ఇవ్వడంతో నా దినచర్య మొదలౌతుంది. అటుతర్వాత స్కూల్లో ఓ అరగంటపాటు చింతచెట్టుకింద కూర్చొని టీచరు లేకుండానే పెద్దబాలశిక్షను చదువుకుని పది గంటలకు వూళ్లో పశువులని, మేకలని మేతకోసం అడవికి తోలుకునిపోయేవాడు ఒక ముసలాయన. ఆయనతో కలిసి నేను కూడా వాటిని మేపడానికి వెళ్లేవాడిని సూర్యాస్తమయం వరకూ ఆయనతో కాలం గడిపి ఇల్లు చేరుకునేవాడిని. ఈ విధంగా ఐదవ తరగతి వరకూ నా చదువు కొనసాగింది.

రోజూ స్కూలుకు క్రమం తప్పకుండా హాజరవడం మూలాన ప్రతి యేటా పై తరగతులకు ప్రమోటవుతున్నానే తప్ప నాకు ఏ సబ్జెక్టు గురించిన ప్రాథమిక అంశాలు కూడా తెలియవు.

నారమాకుల పల్లెలో వున్న హైస్కూల్లో నన్ను ఆరవ తరగతిలో చేర్పించారు. మా పల్లె నుండీ హైస్కూలుకు అయిదు మైళ్ల దూరం. ప్రతిరోజూ కాలినడకనే స్కూలుకు వెళ్లేవాడిని. స్కూలుకు వెళ్లేటప్పుడే మా అక్కయ్య, అన్నయ్యలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను వారికందజేసి అటునుంచటు స్కూలుకు వెళ్లేవాడిని.

ఆరవ తరగతిలో తెలుగు తప్ప ఇతర భాషలున్నాయన్న ఆలోచన లేని నాకు ఇందిరమ్మ అనే టీచరు ప్రేమతో నన్ను దగ్గర కూర్చోబెట్టుకుని ఇంగ్లీషు అక్షరాలని నేర్పించింది. అది నా భవిష్యత్తుకు దిశానిర్దేశాన్ని చూపించింది.

నేను హైస్కూల్లో చేరిన తర్వాత మా పల్లెలో వున్న స్కూలుకు పిల్లలొస్తున్నారో, లేదోగాని చింతచెట్టు మాత్రం చెక్కుచెదరకుండా వుంది.

నాకు మాత్రం స్కూలుపిల్లలు అగుపడేవాళ్లు కాదు.

స్కూలు ఇలాగే కొనసాగితే కొంత కాలానికి ప్రభుత్వంవారు మంజూరు చేసిన ఏకోపాధ్యాయ స్కూలును రద్దు చెయ్యడానికి అవకాశముంది. ఏదో ఒక విధంగా మా పల్లెలో వున్న స్కూలును నిలబెట్టాలన్న ఉద్దేశంతో చింతచెట్టుకింద కొంతమంది పిల్లల్ని కూర్చోబెట్టుకుని వారికి ప్రైవేట్లు చెప్పి కొంత డబ్బు సంపాదించుకునేవాడిని.

ఆ విధంగా సంపాదించుకున్న డబ్బుల్ని

కార్టూన్లకు ఆహ్వానం

కార్టూనిస్టులనుండి ఆరోగ్యకరమైన హాస్యాన్ని అందించే కార్టూన్లను స్వాగతిస్తున్నాం. అంశం ఏదైనా సరే! మంచి హాస్యాన్ని అందించాలి. కార్టూన్లతోపాటు మీ పేరు, చిరునామా, హామీపత్రం తప్పనిసరిగా జతచేయాలి. ఎంపిక కాని కార్టూన్లను తిప్పి పంపగోరేవారు తగిన పోస్టేజీ జత చేసిన కవరు పంపించాలి.

కార్టూన్లు పంపించాల్సిన చిరునామా:

ఎడిటర్, ఆదివారం వార్త నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

జాగ్రత్త చేసుకుని వాటిని స్కూలు ఫీజులు కట్టుకోడానికి, పుస్తకాలు కొనుక్కోడానికి వుపయోగించుకునే వాడిని.

* * *

ఇంట్లో పూట గడవడం కష్టమైపోయింది. ఈ కారణంగా ఎనిమిదవ తరగతి చదువుతున్న మా అక్కయ్య అర్ధాంతరంగా స్కూలు కెళ్లడం మానేసింది.

మరుసటి రోజు మా నాన్న మా అక్కయ్యతో "నువ్వు వున్నఫళంగా స్కూలెందుకు మానేసినట్లు?" అని అడిగాడు.

ఆ మాటలకు మా అక్కయ్య మా నాన్నతో "నేను సదువుకొని ఉద్యోగాలు సేయాలా! ఊళ్లేలాలా! నా సదువుకవుతున్న ఖర్చులతో నా తమ్ముళ్లు చదువుకుంటారు కదా! ఎంతైనా వాళ్ల మగపిల్లలు కదా!" అని అన్నది.

* * *

మా అక్కయ్యది బాగా కష్టపడే మన స్తత్వం. ఇల్లు గడవాలంటే ఏదో ఒక పని చెయ్యాలన్న నిర్ణయం తీసుకుంది. అదేమిటంటే- కొంత పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయాలని.

ఆమె తీసుకున్న నిర్ణయం నాకు గోరుచుట్టుపై రోకటిపోటన్న చందంగా ప్రతిరోజూ చేసే పన్లతోబాటూ పొలంపనులు కూడా మీద పడ్డాయి. కాకపోతే ఇంట్లో తిండిగింజలకు కొదవ లేకుండా వుండేది.

పొద్దున్నే లేచి పొలం దగ్గరికెళ్లి వ్యవసాయపు పనులన్నీ ముగించుకుని, అన్నయ్యకు క్యారియరు, పాలు మూట గట్టుకుని వాటిని అక్కడికి చేర్చి, నేను స్కూలుకు వెళ్లి రావడం ఒక అలవాటుగా మారిపోయింది.

ఈ విధంగా ఆరవ తరగతి నుండీ పదవ తరగతి వరకూ చదువుకున్నాను.

తెలియని సబ్జెక్టులతో, పాఠాలు చెప్పని టీచర్లతో సహకరించని కుటుంబంతో, ప్రతికూల పరిస్థితులనే వరదలో ఈదుతూ పదవ తరగతి పరీక్షలు రాశాను, 1984వ సంవత్సరంలో.

పరీక్షా ఫలితాలొచ్చాయి. ఆ సంవత్సరంలో ఆ స్కూలు ఫస్ట్ మార్కులు నావే అవడంతో నా ఆనందం అంబరాన్నంటింది. ఇన్ని రోజులూ నేను పడ్డ కష్టం దూదిపింజలా ఎగిరిపోయింది.

* * *

ఇంత కష్టపడి చదువుకున్నాను నేను. అదే ఇప్పుడు పిల్లలు నేనప్పుడు చదువుకోడానికి పడ్డ కష్టాల్ని భరిస్తూ చదువును కొనసాగించగలరా? అన్న ప్రశ్న నా మదిలో అప్పుడప్పుడు మెదుల్తుంటుంది.

ఆ మాటలు విన్న నేను మా బావగారితో-

"ముమ్మాటికీ వారి చదువును కొనసాగించలేరు. ఇప్పుడు మీరే ప్రత్యక్షంగా చూశారు గదండీ! మీరప్పుడు ఐదు కిలోమీటర్లు నడిచెళ్లి చదువుకుంటే, నా కొడుకు, నా తమ్ముడి పిల్లలు స్కూలుకెళ్లడానికి ఆటో, ఆ ఆటో వచ్చిన తర్వాత అప్పుడు పుస్తకాలు సర్దుకుంటూనో, టిఫిన్ తింటూనో వుంటారు. ఆ వచ్చిన ఆటోవాడు వెళ్లిపోకుండా వీళ్లలో ఎవరో ఒకరు పుస్తకాల సంచిని ఆటోలో పడేసి ఆటో దగ్గరికి, ఇంట్లోకి అయిదారు సార్లు తిరుగుతారు.

ఇకపోతే మా అమ్మాయి... మీరు చూస్తుండగానే- వాళ్లమ్మ "టిఫిన్ తిని కాలేజీ కెళ్లమ్మాయ్!" అని అంటే-

"నాకు టిఫిన్ తినడానికి టైం లేదని కాలేజీకి వెళ్లిపోయింది.

ఆ రోజుల్లో మా ఆర్థిక స్థితి బాగులేక చదువుకుందుకు నేను కడుపు మాడ్చుకుని స్కూలుకెళ్లిన సందర్భాలు కోకొల్లలు. నేడు ఆర్థిక పరిస్థితి బాగుండి, తినడానికి అవకాశమున్నా తినడానికి టైం లేదని కడుపులు మాడ్చుకుని విద్యాలయాలకు వెడుతున్నారు నేటి తరం విద్యార్థినీ విద్యార్థులు.

మా రోజుల్లో పదవ తరగతి వరకూ ఉచిత విద్య. నామినల్ ఫీజుతో చదువుకున్నాం. మాకు పాఠాలు చెప్పే టీచర్లు, వారు చెప్పే పాఠాలతో నైతిక విలువల్ని జోడించి పాఠాలు చెప్పేవాళ్లు, ఆలోచించడం నేర్పేవాళ్లు.

వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు పెట్టి మాలో అంతర్గతంగా నిబిడీకృతమైన సృజనాత్మకతని వెలికితీసేవారు. ఆటలాడుకోడానికి ఆటస్థలం వుండేది. ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ మానసికోల్లాసం పొందేవాళ్లం.

అదే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల స్థానంలో ఇబ్బడి ముబ్బడిగా కార్పొరేటు విద్యాసంస్థలు, కార్పొరేటు చదువులు, విలువలు లేని చదువులు, అర్థం పర్థం లేని చదువులు. ఆడుకుందామంటే ఆట స్థలాలుంటేగా! ఇరవై నాలుగ్గంటలూ చదువు... చదువు... చదువు. మరో ధ్యాస లేదు.

నేటి సభ్య సమాజంలో విద్య పెట్టుబడి లేని వ్యాపార వస్తువుగా మారిపోయింది. కార్పొరేటు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు రకరకాల ఆకర్షణలను చూపెట్టి, వారిని మభ్యపెట్టి ఫీజుల రూపంలో వేలకు వేలు, లక్షలకు లక్షలు డొనేషన్ల రూపంలో గుంజుకుంటున్నారు.

మొత్తంమీద నాటి చదువులకి, నేటి చదువులకీ మధ్య అంతరం ఎంత అని ఒక్కసారి ప్రశ్నించుకుంటే 'హస్తిమశకాంతరమంత' అని చెప్పక తప్పదనిపిస్తున్నది.

■

భయానికి రెండు ముఖాలు

ఈ వారం కవిత్వం

భూమికి బాధ్యతలెక్కువ
ఆకాశానిది ఆకతాయితనం
అప్పుడప్పుడూ భూమిపై
కుప్పకూలుతుంది
చిత్తకార్తెలో వర్షాన్ని మొయ్యలేక
ఎండా కాలంలో రోహిణిని తాళలేక!
సినిమా మొదటి ఆట పూర్తైంది
హాలు జనగణమన పాడుతూంది
వాకిలి దాటటానికి ముందుగానే
దేశాన్ని స్మరించమంటూంది!
తూర్పున విశాల మైదానంలో
అప్పుడే కూలీల ఎసర్లు
పొయ్యిలపైకెక్కాయి
ఆరుబైట గూడు లేని చిరునామాలకు
ఎండా వానలు అంటుకట్టిన నేస్తాలు
హఠాత్తుగా ఓ బిడ్డ
ఆకలి ఆక్రందన ఎత్తుకుంది
అలవాటు పడ్డ జీవులకు
అది మామూలు స్వరం
ఆకలిగొన్న ఒక బిడ్డ పరుగెత్తుతూ వచ్చి
అమ్మ వొడి చేరి రొమ్ము అందుకుంది
ఒక చేత్తో బిడ్డను పొదివిపట్టి
ఒక చేత్తో తల్లి తెడ్డు తిప్పుతూంది
మండే కట్టెలు మండని కట్టెలకు
మంట అందిస్తున్నాయి
మండే కడుపులు మండుతున్న
పొయ్యిల్ని చూస్తున్నాయి!
ఇంకా యింటికి చేరని రైతులు పొలాల్లో
ఆకాశానికి కళ్లతికించి కూర్చున్నారు
వొళ్లు చిట్లిన పొలాలు వర్షలేపనం కోసం
ఆకాశాన్ని అర్థిస్తున్నాయి
గొడ్రాళ్లను చేసినందుకు
పంట కాలువలు దుఃఖిస్తున్నాయి!
రంగు మారిన మేఘాలు
వీటిని నెత్తికెత్తుకున్నాయి
ఉరుములు మెరుపులకు భయపడ్డ పిడుగు
మేఘాల వొడిలోంచి జారిపడింది
రైతులు నేలపై చూపులు పరచి
ఇంటిముఖం పట్టారు
ఉడికే అన్నాన్ని ఆకాశాన్ని
కూలీలు మార్చి మార్చి చూస్తున్నారు!
వర్షం కురవకపోతే రేపు చేతికి ముద్ద
అందదేమోనని రైతుల భయం
వర్షం కురిస్తే నేడు చేతిముద్ద
నోటికందదేమోనని శ్రామికుల భయం!

– అడిగోపుల వెంకటరత్నమ్

హరితహారం-పూలహారం

హరితహారంతో ప్రశాంత
వాతావరణం పదిలం
మనిషికి పది కాలాల ఆయుష్షు
పచ్చని కొమ్మ, విచ్చిన పువ్వు
కనులకు ఇంపు మనసుకు సొంపు
హరితహారంలో పూలహారం
పూజకు శ్రేష్టం

తులసిమాల క్రిష్ణునికిష్టం
మల్లెపువ్వు మహాలక్ష్మికిష్టం
గన్నేరు పువ్వు గౌరీదేవికిష్టం
సంపంగి పువ్వు సరస్వతీదేవికిష్టం...
పూలంగి సేవలోని పువ్వులు..
దళాలు దేవుళ్లందరికి ఇష్టం.

ముదితలకు ముచ్చటైన పూలమాలలు
హరితహారంలోనే లభ్యం
నందనవనం జనం చేతిలోనే వుంది
చెట్లను నాటి, తోటలు పెంచి
ప్రశాంత వాతావరణం పంచండి!

– ఆర్.తారా బాలకృష్ణ

విరమణ

అలుపెరుగని ప్రయాణంలో,
ఆకస్మిక విరామం... విరమణ!
జగమెరిగిన విధి నిర్వహణలో,
శాశ్వత విశ్రామం... విరమణ!
ఒదగబడ్డ మనసులకు విరామం,
అణచబడ్డ రెక్కలకు విహారం!
నిన్నటిదాకా చేతినిండా పనులు,
రేపటినుండి చేతులు ఖాళీ!
నిన్నటిదాకా మనసునిండా
మనుషులు,
రేపటినుండి మనసంతా ఒంటరి!
అలవాటైన అడుగులకు,
ఎటు వెళ్లాలో తెలియదు!
అలవాటైన మాటలకు,
ఎటు పలకాలో తెలియదు!
ఒక్కసారిగా హృదయం ఆగినట్లు,
ఒక్కసారిగా అలలు నిలిచినట్లు,
రంగుల చిత్రమే మారిపోవును!
బతుకు చిత్రమే మారిపోవును!
హోదాలు, అధికారాలు అశాశ్వతాలు
హంగులు, ఆర్భాటాలు అర్థరహితాలు!
నలుగురితో నిలుపుకున్న బంధాలే,
నలుగురినీ కలుపుకున్న చేతులే,
మనదాకా తోడుంటాయి!
కడదాకా నిలుచుంటాయి!

– పుట్టి గిరిధర్

సింగిల్ పేజీ కథ

పశువు-ఓ మనిషి కథ

- డాక్టర్ దేవరాజు మహారాజు

నగరంలో నున్నటి రోడ్డు వేగంగా పరుగెడుతోంది. నేపథ్యంలో పోలీస్ బ్యాండు తీవ్ర స్థాయిలో వినిపిస్తోంది. తాగినట్టుగా అంగలు వేస్తూ ఎగురుతున్న కాళ్లు.

కాళ్లమీద తెల్లని ఖద్దరు ధోవతులు, లాల్చీలు, టోపీలు ఉన్నవాళ్లందరూ నపుంసక నృత్యాలు చేస్తున్నారు. కేబరే నర్తకిలాగా ఒక్కొక్క వస్త్రం విడిచేసి దారిలో పారేస్తున్నారు. వస్త్రాలమీద నుండి జీబు చక్రాలు తిరుగుతున్నాయి.

జీబునిండా పూలదండలు.... అత్తరు సువాసనలు. జీబులో దున్నపోతును కూర్చోబెట్టారు. దాని మెడనిండా పెద్ద పెద్ద పూలదండలు... నల్ల శరీరం మీద కుంకుమ, బుక్క, గులాలు వగైరా.

వ్యాఖ్యాత: నగరంలో పెద్ద ఎత్తున జరిగిన మహామంత్రి పుట్టిన దినోత్సవంలో పార్టీ నాయకులు, మండలి సభ్యులు, చిన్నా పెద్దా మంత్రులు పాల్గొన్నారు. తమ అభినందనల్ని వ్యక్తపరిచారు.

నపుంసక నృత్యకారులు 'సిగ్గువిడిచి' దున్నముందు పడేస్తున్నారు. దున్న మెప్పుకోలుగా కళ్లు మూసుకుని దవడలాడిస్తోంది. ఎప్పుడో తిన్న తిండి అరగడానికి నెమరు వేస్తోంది. కొందరు ఆడవాళ్లు, మగవాళ్లూ నగ్నంగా దున్నను కౌగలించుకుని కూచున్నారు. కొందరు మనుషులు మనుషులుగానే ఉండి గాడిదలా ఓండ్ర పెడుతున్నారు. ఊరేగింపులో నడుస్తూ కొందరు చటుక్కున జీబు ఎక్కి దున్న గిట్ట గొప్పతనం గూర్చి ఆలోచించి గీతాలు ఆలపిస్తున్నారు.

వ్యాఖ్యాత: సినీ నటీమణులు, నటులు మహామంత్రి పట్ల తమ అవ్యాజమైన ప్రేమను బహిరంగపరిచారు. ఆస్థాన గాయకులు, ఆశ్రయించిన కవులు అతని గొప్పతనాన్ని ప్రశంసించారు.

అర మైలు ఆక్రమించుకున్న ఆ ఊరేగింపులో వేల సంఖ్యలో తలలు కనిపిస్తున్నాయి. రోడ్డు ముందుకు పోలేకుండా అయినందువల్ల, రోడ్డుమీది ప్రయాణికులు దిక్కులు చూస్తున్నారు. జీబు వెనకాలే కొంతమంది నడవడం మానేసి, రోడ్డు మీద అంబాడుతున్నారు. లారీలు దిగగానే పోయించబడిన సారా జనంలో హుషారుగా నడుస్తోంది. 'జై... జై' అని అరుస్తోంది.

* * *

పెద్ద మైదానం.

మైదానం ఆక్రమించిన.. పంచబడిన డబ్బు... గోల... చేపల మార్కెట్‌లోలాగా అక్కడక్కడ గుంజలకు కట్టిన సౌండ్ బాక్సెస్ లోంచి మాటలు.

"ఇప్పుడు మహాఘనత వహించిన గౌరవనీయులు మహామంత్రి తమ జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలు చెపుతారు".

ఓ మూల ఓ ముసలాడు మూర్ఛపోయాడు. అతని లాగానే బలవంతాన లారీలో ఈడ్చుకురాబడ్డ మరో యువకుడు ముసలాణ్ణి చూసి గాబరా పడుతున్నాడు.

అందరూ చప్పట్లు చరుస్తున్నారు. చప్పట్ల చప్పుడులో నేపథ్యంలోని పోలీసు బ్యాండు ఆగింది.

దున్న తన గంటలతో, దండలతో మైకు, ముందుకు దూకింది. దవడలాడించుకుంటూ, తోక ఊపుకుంటూ, చొంగ కార్చుకుంటూ, చెవులాడిస్తూ నిలబడింది. వెంటనే సెక్రటరీ వచ్చి డప్పు అందించాడు. దున్న గభీలుమని కూలబడి, వెనక కాళ్లతో డబ్బు అణగబెట్టి, ముందు కాళ్ల చేతులతో వాయించడం మొదలుపెట్టింది.

నిశ్శబ్దం... అంతా నిశ్శబ్దం.

కార్యాలయాలలో, పొలాలలో, ఫ్యాక్టరీలలో అంతా నిశ్శబ్దం! ప్రజా జీవనం స్థంభించినట్టు- రోడ్డుమీద ఎక్కడి వాళ్లక్కడే

నిలబడిపోయారు.

ప్రభుత్వ భవనాలపై జాతీయ జెండాలు, సరైన గాలి లేనందువల్ల ముఖాలు దించుకున్నట్లు, సంతాపం తెలియజేస్తున్నట్లు కుంచించుకుపోయి, ముడుచుకుని వేలాడబడ్డాయి. ఉరి తీయబడ్డ అమర వీరుల్లాగా!!

* * *

ఊళ్లో పంచాయతి ఆఫీసు వరండాలో వార్తలు చదువుతున్న ప్రభుత్వ రేడియో- "ప్రజా ధనాన్ని దుర్వినియోగపరుస్తున్నారని మహామంత్రి గురించి వదంతులు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన శిక్ష తీసుకోబడింది. చాలా మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగా ఉంది..."

రేడియో వింటున్నవారు ఒక్కసారి లేచి, కాండ్రించి ఉమ్మి, పై గుడ్డ దులిపి భుజాన వేసుకుంటూ కదిలారు.

"నెరియా అన్యాలమై పాయె. ఈc... యవ్వ! పొయ్యే కాలమొచ్చినట్టుంది. పసురాలు రాజ్యాలేలబట్టె... పసురం మనిషి కంటె బలం గల్లదే గావొచ్చు. కానీ, దాన్ని అదుపుల బెట్టేది మనిషే గదా! అందరొకపట్టయి మనుషుల రాజ్యం దేవాలె!" అన్న ఆలోచన జనాన్ని అణుబాంబులాగా తయారు చేస్తూ ఉంది!! ■

వాస్తువార్త

వాస్తువిద్వాన్ సాయిశ్రీ

డా॥ దంతూరి పండరినాథ్

3-2-4, కింగ్స్‌వే, సికింద్రాబాద్- 3

సెల్స్: 9885446501/ 9885449458

పరజల వేధ అంటే ఏమిటి?

ఒక గృహంలోని, ఆ గృహావరణలోని నీటి ప్రవాహాలు వాస్తు నియమాలకు విరుద్ధంగా వున్నప్పుడు ఆ ఇంటికి 'స్వజల వేధ' అనే వాస్తు దోషం కలుగుతుంది. అలాగే పరుల ఇంటి నుండి వచ్చే నీటి ప్రవాహం తమ ఇంటిలోనికిగానీ, తమ ఇంటి ఆవరణలోనికిగానీ ఏ దిక్కు నుండి ప్రవహించినా తమ ఇంటికి 'పరజల వేధ' అనే వాస్తు దోషం కలుగుతుంది. ఇలాంటి దోషం వలన విష జంతువు, విష కీటక ప్రమాదాలు, శత్రు భయాలు, కలహాలు కలిగే అవకాశం ఏర్పడుతుంది.

తమ ఇంటిలోకి ప్రవహించే నీరు భూమి ఉపరితలం ద్వారా, లేదా భూమి అడుగున ప్రవహించే నీరు భూమి ఉపరితలంద్వారా, లేదా భూమి అడుగున పైపుల ద్వారా అయినా దుష్ఫలితాలు కలుగుతాయి. పరుల ఇంటి నుండి ప్రవహించే నీరు తమ ఇంటిని కూడా దాటి వెళ్లిపోయినట్లయితే ప్రవాహ దిక్కుననుసరించి ఫలితాల తీవ్రత హెచ్చు, తగ్గులుగా ఉంటుంది. పరుల ఇంటినుండి నీటి ప్రవాహం తమ గృహంలోకి వచ్చి ఆగిపోవటం వలన అతి తీవ్రమయిన దుష్ఫలితాలను పొందవలసి ఉంటుంది. ఇతరుల చూరుపై నుండి కారిన వర్షపు నీరు తమ ఇంటి ఆవరణ లోపల పడినట్లయితే కూడా 'పరజల వేధ' దోషం కలుగుతుంది. అంటుడు మిద్దెలకు ఈ విధమయిన దోషం వుండదు. చాలా చోట్ల రెండు ఇండ్ల మధ్యన మురుగు నీరు ప్రవహించటానికి కొంత స్థలాన్ని (షేర్ సందులు) వదిలిపెడతారు. ఆ స్థలంలో నుండి మురుగునీరు పోవటానికి కాలువలుగానీ, పైపు లైన్స్‌గాని (అండర్ గ్రౌండ్) ఏర్పాటు చేస్తారు. అత్యాశకొద్ది ఆ స్థలాలను కూడా ఇంటి ఆవరణలోకి కలిపేసుకొని ప్రహరీగోడలు కట్టి కొందరు తమ భూభాగాన్ని పెంచుకుంటూ వుంటారు. ఇలా చేయటం వలన వారు పెంచుకున్న భూభాగం అడుగునుండి ఎందరో వదిలిన మురుగునీరు ప్రవహిస్తూ వుంటుంది. కాబట్టి వారికి 'పరజల వేధ' అనే వాస్తు దోషం తీవ్రంగా కలుగుతుంది. వాస్తు దోషం కలిగించే పెద్ద స్థలంకంటే వాస్తు దోషం లేని చిన్న స్థలం మనకు ఎంతో మేలు చేస్తుంది. మాటిమాటికి విపరీతమయిన శత్రుభయం కలుగుతున్నా, భరింపరాని కలహాలు కలుగుతున్నా, విష కీటకాలు, విష జంతువులు ప్రమాదకరంగా పరిణమిస్తున్నా ఆ ఇంటికి 'పర జలవేధ' దోషం వున్నదేమోనని సరిచూసుకోవాలి. అలాంటి దోషం వున్నప్పుడు సరిచేసుకోవడంవల్ల పైన సూచించిన ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చు.

మార్పులు చేయడానికి వీలవుతుందా?

ఆదినారాయణ - నూజివీడు

ప్రశ్న: మాది నాలుగు పోర్షన్ల భవనం. ఒక్కో పోర్షన్‌లో మూడు గదులున్నాయి. నలుగురం అన్న దమ్ములం ఒక్కో పోర్షన్‌లో ఉంటున్నాం. మా ఇల్లు దక్షిణ ముఖ ద్వారంలో ఉంది. ప్లాన్ చూపించిన విధంగా మా ఇంటికి ఆగ్నేయ దిశలో వేరేవారి ఇంటి గోడకు కలిసి వుంది. ఆగ్నేయ దిశలో మెట్లు ఉన్నాయి. ఈశాన్య దిశలో నల్లా ఉంది. ఉత్తర దిశలో వేరే ఇంటికి ఆనుకొని వుంది. నైరుతి దిశలో ఖాళీ స్థలం పెరిగి ఒక మూలలాగా వుంది, వాయువ్య దిశలో ఒక బావి ఉండేది. ప్రస్తుతం ఆ బావిని పూడ్చి వేసాం. 1996 సంవత్సరంలో ఈ ఇంటిని వేరేవారి నుండి కొన్నాం. అప్పటి నుండి మా ఇంట్లో మంచి జరగటం లేదు. అన్ని అశుభాలే. మా నాన్న చనిపోయాడు. మా తమ్ముడు 2004లో చనిపోయాడు. కొంత మంది మా అన్నదమ్ముల మీద పోలీసు కేసులు పెట్టారు. ఏ కారణం లేకుండానే గొడవలవుతున్నాయి. మా గృహం వాస్తు పరంగా ఉన్నదా? లేదా? ఇప్పుడున్న ఇంటి నిర్మాణాన్ని వాస్తుపరంగా సరిచేయడానికి వీలవుతుందా?

జవాబు: పెరిగిన నైరుతి భాగాన్ని మూలమట్టానికి సవరించి కట్ చేయటం అవశ్యం. సవరించిన పశ్చిమ గోడకి లెట్రిన్, బాత్ రూములు నిర్మించవచ్చు. ప్రస్తుతం ఆగ్నేయానికి నిర్మించినట్లు కనబడుతున్న మీ ఇల్లు, నైరుతి మూలను సవరించటం వలన దక్షిణానికి నిర్మించినట్లుగా కనిపిస్తుంది. మీరు పూడ్చేసిన బావికి 'ఉదకశాంతి' చేసిందీ/ లేనిదీ తెలుపలేదు. 'ఉదకశాంతి' పూజ చేయకుండా బావులు పూడ్చటం వలన కూడా చెడు ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. వాయువ్యంలో దక్షిణాభి ముఖంగా ఎక్కే మెట్లు ఉండవచ్చు. ఈ మార్పులు చేయటం వలన కొన్ని దోషాలు సవరింపబడి సత్ఫలితాలు పొందే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

ఈశాన్య మూలలో బావి ఉండవచ్చా?

రమేష్ - నంద్యాల

ప్రశ్న: మా ఇంటికి సరిగ్గా కోణంలో అంటే మా ఇంటి మూల నుండి (ఈశాన్య మూల) ప్రహరీ ఈశాన్య మూలకు తాడు లాగితే సరిగ్గా మధ్యలో బావి ఉన్నది. ఇలాంటి సందర్భాలలో నేను ఏమి చేయాలి? ఆ బావిని పూడ్చి వేసి వేరే బావిని తవ్వవలసి ఉంటుందా? ఉన్న బావిని అలాగే ఉంచాలా?

జవాబు: 'ఉదకశాంతి' పూజ చేసి పూర్తి ఈశాన్య మూలలో వున్న బావిని మూసి వేయవచ్చు.

ఈశాన్య మూలకు బావి దగ్గరగా వున్నప్పటికీ ఇంటికి బావిపోటు లేనట్లయితే మూయవలసిన అవసరం ఉండదు. పోటు లేని చోట తూర్పు/ ఉత్తర భాగాలలో బావి లేదా బోర్ తవ్వవచ్చు. ■

వాస్తువిద్వాన్ డా॥ దంతూరి పండరినాథ్ పాఠకుల సమస్యలకు ఆదివారం 'వాస్తువార్త'లో సమాధానాలిస్తారు. ఈ కింది కూపన్ జతచేసి సమస్యలు పంపవలసిన చిరునామా: సాయిశ్రీ వాస్తు కన్సల్టెన్సీ, 3-2-4, కింగ్స్‌వే, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3

వాస్తువార్త

పూర్తి పేరు: --

పుట్టినతేదీ:-------------------- ఊరు: --------------

జన్మనక్షత్రం:----------తల్లిపేరు:----------------------

చిరునామా: --

------------------- ఫోన్: ----------------------

పర్సనల్ పాయింట్

చల్లా సుబ్రహ్మణ్యం

1 సి-ఐక్యూ టవర్స్, 3-4-540,
నారాయణగూడ, హైదరాబాద్-27
మొబైల్: 9866362224/ 9553662224
challascounsel@gmail.com
www.challascounsel.com

అబద్ధాల అబ్బాయితో ఎలా?

టి.ఆర్.కె.యస్ - ఆదిలాబాద్

ప్రశ్న: మా బాబుకి 12 ఏళ్లు. 7వ క్లాస్ చదువుతున్నాడు. 80 శాతం వస్తుంది. బాబు చదువు విషయంలో మాకు ఎలాంటి భయం లేదు. కానీ వాడి ప్రవర్తన, క్యారెక్టర్ పట్ల చాలా భయంగా వుంది. వాడు నోరు తెరిస్తే అబద్ధాలు. ఆ అబద్ధాలు కప్పిపుచ్చుకోవడానికి ఇంకో 100 అబద్ధాలు. ప్రతి చిన్న విషయానికీ అవసరం ఉన్నా లేకున్నా అబద్ధాలు ఆడుతాడు. మా వారు కొంచెం స్ట్రిక్ట్. బాగా క్రమశిక్షణతో ఉంటారు. చిన్నప్పుడోసారి వాడు చేసిన ఏదో పనికి కొట్టారు, వాడు అలా అయినా భయపడతాడని. కానీ అలాంటిది ఏమీ జరగలేదు. హోమ్ వర్క్ విషయంలో, తన బుక్స్ గురించి, స్కూల్లో జరిగిన విషయాల గురించి ఇలా ప్రతీ విషయంలోనూ అబద్ధమే. ఏం చేయమంటారు?

జవాబు: అమ్మా! పిల్లల్ని కొట్టడంవల్ల ఏ విధమైన ఉపయోగం వుండదని ఈ పాటికి గ్రహించే వుండాలి. లేకపోతే ఇప్పటికైనా తెలుసుకోండి. కొట్టడంవల్ల ఉపయోగం లేకపోగా నష్టం గ్యారంటీగా వుంటుందని నా నమ్మకం. సో... కొట్టడం అసలు వద్దు. మీ బాబు తెలివైనవాడే తల్లీ. మార్కులు బాగానే వస్తున్నాయి. అంటే చదువులో బాగానే వున్నాడు. తను ఆడిన అబద్ధాల్ని కప్పిపుచ్చుకోడానికి మరిన్ని అబద్ధాలు సృష్టించగలుగుతున్నాడు. అంటే కల్పనాశక్తి, ఊహాశక్తి కూడా బాగున్నట్లే. చుట్టుపక్కల వాతావరణం బాగా లేదనిపిస్తోంది. వాతావరణం అంటే 'ఇంటి పరిస్థితులు కూడా' అని అర్థం. చుట్టూ వున్న పరిస్థితుల్ని ఎలా మార్చాలో మీరిద్దరూ (తల్లిదండ్రులు) నేర్చుకోండి. మీరిద్దరూ ఎలా మారాలో, పరిస్థితుల్ని ఎలా మార్చుకోవాలో నేను నేర్పిస్తాను... రండి.

ప్రతి పనినీ వాయిదా వేస్తాడు

యం.ఆర్ - నెల్లూరు జిల్లా

ప్రశ్న: మాకు ఇద్దరు పిల్లలు. పెద్ద బాబు బి.టెక్. మూడవ సంవత్సరంలో ఉన్నాడు. చిన్నవాడు టెన్త్ పరీక్షలు రాసాడు. పెద్దవాడు మాకు దూరంగా హాస్టల్‌లో ఉంటాడు. వాడితో మాకెలాంటి సమస్యా లేదు. చిన్నవాడు మాతో ఉంటాడు. ఇద్దరికీ వయసులో తేడా కొంచెం ఎక్కువగా ఉండటం వల్లనేమో చిన్నవాణ్ణి కొంచెం గారాబం చేశాం. అదే మాకిప్పుడు ఇబ్బందిగా మారింది. బాగానే చదువుతాడు. 70-80 శాతం వస్తుంది. వాడి ప్రవర్తన మాకు నచ్చట్లేదు. క్రమశిక్షణ లేదు. ఉదయం తొమ్మిది అయ్యేదాకా లేవడు. రాత్రి ఒంటి గంట అయ్యేవరకు పడుకోడు. అసలు ఏ గ్రూపు తీసుకోవాలి అన్నదానిమీద ఆలోచన లేదు. ఏ పనీ చెప్పగానే చెయ్యడు. "తర్వాత చేస్తాను, అయిదు నిమిషాలాగు, అంత అర్జెంటు ఏముంది" అంటాడు. బ్యాడ్మింటన్ బాగా ఆడతాడు. అలాగని జాయిన్ చేస్తే మూడు రోజులు వెళ్లి ఆపేస్తాడు. జిమ్‌కి వెళ్లమంటే సరేనంటాడు. రెండు రోజుల తర్వాత మళ్లీ మామూలే. ఏ పనైనా వాయిదా వేస్తాడు. తను చెయ్యలేడు అనే సమస్య లేదు. ఏదైనా చెయ్యగలడు. కానీ ఈ ధోరణితో ఉంటాడు. వీణ్ని ఎలా బాగు చెయ్యాలి? అసలు వీడికున్న సమస్య ఏంటి?

